తెలుగు జాతీయ దినపత్రిక


# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

ఖమ్మం : fb.com/vaartha

PUBLISHED FROM KHAMMAM, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

27-8-2022 శనివారం సంపుటి : 28 సంచిక : 208, పేజీలు : 10+4 వెల : 6.50











కొంగరకలాన్‌లో గురువారం కలెక్టరేట్‌ను ప్రారంభించిన అనంతరం కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న ముఖ్యమంత్రి కెసిఆర్. చిత్రంలో మంత్రి సబిత, సిఎస్ ఇతర నాయకులు

# పంటలా! మంటలా?

≫ కూల్చడానికి ఒక్కొక్క ఎమ్మెల్యేకు రూ.25కోట్లు చొప్పున ఇవ్వడానికి ప్రయత్నించిన విషయాన్ని గుర్తు చేశారు. గత 8ఏళ్ల కాలంలో తెలంగాణకు ఎలాంటి సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలు భాగంగా ఎక్కడ కూడా ఇచ్చిన దాఖాలాలు లేవన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వ్యవసాయ రంగంలో అనేక వినూత్న మార్పులు తీసుకురావడం జరిగిందని గుర్తు చేశారు. సామాన్య పేద రైతులకు మరింత దగ్గర కావాడానికి తమ ప్రభుత్వం కృతనిశ్చాయంతో పనిచేస్తుందని పేర్కొన్నారు. ప్రధానమంత్రి మోడీకి ప్రధానమంత్రి పదవీ సరిపోవడం లేదా అని ఆయనపై పలుసార్లు విమర్శలు గుప్పించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తెలంగాణకు రావాల్సిన కృష్ణ జలాలు వాటాలు తేల్చాల్సిన కేంద్ర ప్రభుత్వం గత 8ఏళ్లుగా కాలయాపన చేస్తుందని,కృష్ణబోర్డు కమిటీ కూడా అప్పుడు ఇప్పుడు అంటూ జాప్యం చేయడం పట్ల సీఎం నిప్పులు చెరిగారు. గతంలో తాము ఈ విషయంపై సుప్రీంకోర్టును ఆశ్రయించడం జరిగిందని, చివరకు కేసు విత్‌డ్రా చేసుకుంటూ ఈ సమస్యలు పరిష్కరిస్తామన్న కేంద్ర ప్రభుత్వం ఏడాది గడుస్తున్న ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు.

టీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుల సంక్షేమాన్ని దృష్ట్యాలో ఉంచుకుని దేశవ్యాప్తంగా ఏ రాష్ట్రంలో లేని రాయితీలను కేవలం తెలంగాణలో మాత్రమే కొనసాగిస్తున్నామని, రైతు బీమా, రైతుబంధు రైతుల కోసం సంవత్సరానికి రైతుబంధు కింద ఎకరానికి రూ.10వేలు పంపిణీ చేస్తున్నామని, రైతుబీమా కింద ఎకర నుంచి గుంట ఉన్న వారికి రైతుబీమా కింద రూ.5లక్షలు వారి ఖాతాలో వేయడం జరుగుతుందని గుర్తు చేశారు. ఈపథకాలను దేశమేకాకుండా ప్రపంచవ్యాప్తంగా అన్నివర్గాల వారు ప్రశాంసిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఒకప్పుడు అంతంతామాత్రంగానే కొనసాగిన విద్యుత్‌ను తెలంగాణలో 24గంటల పాటు నిరాటకంగా సరఫరా చేస్తున్నామన్నారు. ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ అన్ని వర్గాల ప్రజలకు సమూచితస్థానం కల్పిస్తున్నామన్నారు. ఒకప్పుడు దేశంలో అగ్రగామిగా నిలిచిన ఐటీరంగానికి కేంద్ర బింధువుగా ఉన్న బెంగళూర్ బీజేపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇప్పుడు ఐటీరంగంలో రెండవ స్థానంలోకి వచ్చిందన్నారు.

ప్రస్తుతం మన హైదరాబాద్ మొదటిస్థానంలో ఉందన్నారు. వచ్చే ఎన్నికల వరకు జాతీయస్థాయిలో తెలంగాణ రాష్ట్రం దేశవ్యాప్తంగా కీలకభూమిక పోషించబోతుందని, తెలంగాణ ప్రజలంతా కూడా ఈ విషయంలో ప్రతి ఒక్కరు ఐక్యతతో ముందుకు సాగాలని, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని సాగనంపాలని, ఇలాంటి దృష్టా ప్రభుత్వాన్ని సాగనంపాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. మతోన్మాద బీజేపీ రాజకీయాలను ఎదురుకోవాలని పిలుపునిచ్చారు.

పచ్చని పల్లెల్లో చిచ్చుపెడుతూ శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తుందన్నారు. ఈకార్యక్రమంలో విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి, మంత్రి ప్రశాంత్‌రెడ్డి, ఎంపీ రంజిత్‌రెడ్డి, ఎమ్మెల్యేలు మంచిరెడ్డి కిషన్‌రెడ్డి, కాలె యాదయ్య, అంజయ్యయాదవ్, జైపాల్‌యాదవ్, సుదీర్‌రెడ్డి, జడ్పీచైర్‌పర్సన్ అనితాహరినాథ్‌రెడ్డి, ఎమ్మెల్సీ మహేందర్‌రెడ్డి, పలువురు మాజీ ఎమ్మెల్యేలు, నాయకులు తదితరులు ఉన్నారు.

**SINGAM KUIL VIOLET THURSDAY**
DrawDate on:25/08/22

DAY - SINGAM SERIES Dr No:149
1st Prize Rs.100000/- 857106
2nd Prize Rs.7000/- 21333
3rd Prize Rs.3500/-
15037 20400 27228 27360 28326
43327 43517 45324 51830 61140
4th Prize Rs.200/-
0377 2970 3288 3896 4551 6811 7550
8033 8287 9900
5th Prize Rs.100/-
1020 1190 1353 1678 2231 3864 4476
7901 8542 9636
6th Prize Rs.50/-
0068 1314 2769 4550 6428 7435 8938
0099 1425 2774 4556 6446 7501 9089
0187 1469 2803 4714 6579 7572 9224
0299 1492 2860 4857 6635 7598 9327
0392 2069 2866 4916 6698 7806 9524
0393 2150 2908 5189 6863 7871 9597
0411 2174 2942 5198 6870 7991 9690
0563 2320 3180 5389 6900 7993 9713
0569 2433 3406 5435 6907 8229 9716
0707 2448 3709 5710 7015 8332 9784
0786 2490 3870 5904 7108 8528
1019 2573 4067 5953 7112 8634
1031 2592 4095 6003 7202 8689
1088 2628 4132 6030 7222 8714
1231 2768 4348 6423 7276 8822

DAY - KUIL SERIES Dr No:149
1st Prize Rs.100000/- 551789
2nd Prize Rs.7000/- 33210
3rd Prize Rs.3500/-
01136 07014 14953 25165 32271
38912 58144 71031 93096 98433
4th Prize Rs.200/-
0149 1600 4935 5567 6543 6746 6785
7405 9803 9967
5th Prize Rs.100/-
2040 3406 4651 5388 5512 6568 7224
7695 8713 9047
6th Prize Rs.50/-
0016 0831 2386 3360 4851 7240 8885
0137 0951 2396 3494 5010 7311 8938
0222 0983 2525 3585 5144 7489 8960
0272 1157 2551 3637 5234 7507 8988
0451 1216 2553 3651 5336 7573 9066
0464 1261 2692 3835 5783 7578 9102
0546 1287 2832 3852 5940 7705 9234
0554 1607 2900 3854 6044 7851 9565
0594 1666 2904 3935 6122 8003 9719
0621 1750 3007 4171 6137 8192 9825
0662 2085 3019 4387 6143 8275
0668 2204 3070 4506 6188 8412
0689 2207 3227 4623 6862 8467
0755 2313 3266 4743 6914 8613
0787 2356 3317 4843 6957 8818

**ROSA DEER PLATINUM THURSDAY**
DrawDate on:25/08/22

DAY - ROSA SERIES Dr No:149
1st Prize Rs.100000/- 789935
2nd Prize Rs.7000/- 88402
3rd Prize Rs.3500/-
09404 13296 22571 28153 31537
36097 41240 45496 74142 78999
4th Prize Rs.200/-
0103 2608 4489 5334 5590 7019 8054
8172 8635 9349
5th Prize Rs.100/-
0595 0700 4340 5908 6345 6408 8211
8299 9193 9820
6th Prize Rs.50/-
0102 1690 3284 4680 5607 6940 8482
0229 1790 3374 4795 5637 6996 8548
0272 1798 3502 4855 5724 7127 8733
0346 1922 3762 4891 5766 7129 8743
0580 2297 3858 4902 5777 7139 8988
0800 2470 3899 4909 5868 7168 9049
0957 2477 4043 4992 5897 7303 9571
0981 2549 4097 5009 5927 7312 9573
1057 2656 4236 5020 6104 7375 9842
1171 2778 4237 5028 6137 7624 9980
1216 2830 4326 5121 6198 7761
1383 2934 4411 5345 6610 7859
1438 3066 4534 5350 6611 7945
1542 3197 4536 5450 6668 8087
1579 3225 4632 5559 6684 8279

DAY - DEER SERIES Dr No:149
1st Prize Rs.100000/- 369371
2nd Prize Rs.7000/- 35485
3rd Prize Rs.3500/-
01389 08294 22254 26011 31684
40413 42471 51793 81115 97436
4th Prize Rs.200/-
0275 0498 2193 4105 6047 6065 7879
8109 8763 9064
5th Prize Rs.100/-
0308 0826 3995 4911 5498 5994 6148
7249 7896 9938
6th Prize Rs.50/-
0017 1030 2783 4394 5729 7373 8226
0053 1116 3024 4498 5804 7425 8227
0095 1187 3029 4522 6004 7452 8830
0144 1438 3059 4570 6067 7499 9187
0157 1549 3082 4841 6186 7567 9269
0172 1581 3096 4876 6295 7643 9289
0214 1600 3439 4898 6329 7722 9368
0312 1720 3456 4949 6368 7749 9650
0315 1849 3524 4982 6432 7751 9889
0531 1876 3603 4997 6990 7858 9890
0598 1899 3712 5127 6998 7894
0661 2369 3719 5263 7066 7902
0888 2382 3955 5322 7130 7936
0957 2393 4140 5598 7191 8010
0970 2519 4361 5600 7276 8073

**THANGAM VAIRAM GAME THURSDAY**
DrawDate on:25/08/22

DAY - THANGAM SERIES Dr No:149
1st Prize Rs.100000/- 435763
2nd Prize Rs.7000/- 60818
3rd Prize Rs.3500/-
07026 22887 24554 32394 32627
43394 65544 76021 83119 96767
4th Prize Rs.200/-
0167 0357 0781 1368 1699 4569 4766
6272 6853 9302
5th Prize Rs.100/-
1273 4021 5375 6184 6579 7802 8006
9155 9500 9603
6th Prize Rs.50/-
0398 1833 3202 4618 5899 7355 8857
0504 1844 3271 4683 5969 7445 9001
0664 1918 3416 4722 5996 7467 9087
0732 2014 3456 4774 6053 7782 9093
0840 2041 3800 4846 6066 8093 9232
1008 2226 3816 4876 6074 8187 9335
1139 2330 3898 4974 6130 8362 9406
1188 2334 3917 5140 6327 8380 9663
1196 2552 3924 5256 6330 8479 9704
1335 2601 4066 5361 6372 8496 9898
1353 2652 4267 5519 6408 8550
1393 2664 4274 5538 6473 8644
1489 2950 4362 5658 6803 8650
1589 3093 4565 5748 7156 8811
1725 3181 4581 5863 7208 8840

DAY - VAIRAM SERIES Dr No:8
1st Prize Rs.50000/- 349852
2nd Prize Rs.7000/- 10089
3rd Prize Rs.3500/-
20489 32554 37716 40847 50582
50756 58480 76329 83458 89360
4th Prize Rs.200/-
2476 4338 4573 4785 5655 6026 7887
8238 9186 9245
5th Prize Rs.100/-
0891 2919 3422 3995 4780 4795 7079
7856 7983 9534
6th Prize Rs.50/-
0083 1471 2820 4852 6087 6881 8346
0096 1472 2936 4954 6117 6923 8556
0143 1505 3122 4988 6231 6955 8632
0172 1523 3142 5000 6234 6961 8837
0243 1604 3190 5030 6262 7128 9069
0246 1620 3248 5161 6336 7131 9175
0300 1841 3283 5182 6465 7655 9458
0572 1842 3814 5186 6485 7682 9844
0637 2080 3920 5421 6503 7802 9942
0645 2154 3961 5485 6542 7943 9959
0752 2292 4041 5666 6548 8033
1058 2369 4056 5929 6640 8042
1149 2454 4254 5931 6826 8059
1409 2659 4648 5951 6851 8305
1415 2748 4652 6068 6854 8320

**NALLANERAM MANI GAME THURSDAY**
DrawDate on:25/08/22

DAY - NALLANERAM SERIES Dr No:149
1st Prize Rs.50000/- 271298
2nd Prize Rs.7000/- 37457
3rd Prize Rs.3500/-
04144 07386 08096 08747 14003
26106 30716 40783 60935 79039
4th Prize Rs.200/-
0283 1875 3905 4073 4375 4756 5656
6403 8870 9207
5th Prize Rs.100/-
0684 1048 3480 3852 4736 5502 5709
6150 6887 9497
6th Prize Rs.50/-
0093 1971 3043 5469 6556 7704 8833
0225 1986 3085 5603 6647 7828 8994
0270 2110 3167 5674 6708 7942 9262
0639 2220 3184 5756 6749 7963 9273
0772 2268 3711 5901 6753 8022 9299
0851 2332 3827 5932 7042 8089 9443
0892 2381 3960 5953 7152 8106 9544
0983 2391 4331 6030 7169 8171 9795
1155 2479 4340 6033 7198 8355 9810
1182 2547 4439 6146 7278 8398 9957
1198 2597 4856 6173 7309 8478
1781 2728 4911 6428 7366 8513
1782 2746 5166 6442 7407 8516
1897 2752 5211 6455 7431 8536
1904 2866 5341 6501 7625 8710

DAY - MANI SERIES Dr No:8
1st Prize Rs.50000/- 489634
2nd Prize Rs.7000/- 40709
3rd Prize Rs.3500/-
11128 12196 33910 37654 49252
65227 66993 70486 86638 87110
4th Prize Rs.200/-
0198 1784 2830 4418 5146 5975 6231
7431 8034 8667
5th Prize Rs.100/-
0942 1365 2611 3301 3984 4005 4072
5800 8070 9507
6th Prize Rs.50/-
0037 1410 2938 4389 6393 7767 9304
0099 1549 3047 4499 6435 7803 9317
0303 1574 3087 4694 6538 8068 9359
0309 1718 3095 4810 6602 8116 9419
0356 1864 3272 5338 6646 8211 9481
0407 1882 3408 5362 6672 8336 9552
0526 2138 3476 5497 6678 8398 9567
0528 2259 3729 5672 6729 8694 9613
0667 2404 3783 5833 6757 8709 9703
0713 2475 3844 5872 6847 8892 9981
0743 2710 3992 5888 7117 8917
0915 2719 4058 6097 7184 8943
0997 2795 4104 6134 7272 9155
1149 2805 4156 6208 7738 9195
1242 2831 4345 6318 7747 9302

**KUMARAN VISHNU FIRE THURSDAY**
DrawDate on:25/08/22

DAY - KUMARAN SERIES Dr No:149
1st Prize Rs.50000/- 823629
2nd Prize Rs.7000/- 74994
3rd Prize Rs.3500/-
06227 18902 36159 45558 46665
55511 63843 82838 84041 88374
4th Prize Rs.200/-
0132 0891 3878 4333 4596 6866 7606
8299 8398 9396
5th Prize Rs.100/-
0937 1366 1626 1911 4035 4589 7404
8376 9976 9980
6th Prize Rs.50/-
0117 1964 3663 4811 6096 7467 9353
0252 1976 3704 5185 6177 7871 9449
0269 2140 3750 5316 6208 7918 9470
0559 2394 3772 5410 6376 8279 9804
0724 2444 4007 5424 6403 8352 9811
0736 2498 4038 5429 6536 8424 9847
0833 2778 4123 5593 6776 8469 9854
0838 2782 4298 5643 7030 8555 9866
0841 3008 4349 5663 7067 8641 9891
0876 3150 4479 5690 7084 8714 9974
1146 3258 4628 5693 7130 8779
1432 3412 4676 5768 7269 8895
1478 3430 4755 5893 7351 8989
1859 3570 4766 5983 7365 9057
1943 3659 4772 6019 7440 9179

DAY - VISHNU SERIES Dr No:149
1st Prize Rs.50000/- 657511
2nd Prize Rs.7000/- 37848
3rd Prize Rs.3500/-
04082 12801 12901 32539 36285
40119 45071 63665 75844 95387
4th Prize Rs.200/-
2507 2602 2683 2950 3411 4365 5301
5367 6420 7735
5th Prize Rs.100/-
1412 3002 4988 5681 7552 7923 8103
8939 8986 9764
6th Prize Rs.50/-
0090 1603 2632 3812 5737 7754 9092
0151 1644 2704 3861 6007 7900 9123
0498 1863 2776 3945 6023 8082 9274
0543 1949 2830 4010 6069 8168 9324
0645 2035 3019 4106 6473 8169 9340
0699 2065 3168 4166 6474 8369 9447
0703 2131 3311 4278 6483 8406 9580
0724 2169 3398 4402 6485 8467 9683
0797 2202 3408 4725 6495 8499 9690
0899 2228 3454 4920 6547 8542 9974
1010 2298 3482 4933 6790 8815
1123 2314 3490 5080 6907 8856
1189 2497 3610 5083 7177 8933
1527 2509 3637 5319 7497 8956
1591 2605 3750 5409 7635 9039

**SWARNALAXMI LION SILVER THURSDAY**
DrawDate on:25/08/22

SWARNALAXMI SERIES Dr No:149
1st Prize Rs.50000/- 742200
2nd Prize Rs.7000/- 86268
3rd Prize Rs.3500/-
18909 29227 31495 42514 53147
53505 64403 75413 86813 97980
4th Prize Rs.200/-
1310 2303 2942 3114 3670 3807 3939
5227 5748 9052
5th Prize Rs.100/-
0458 0970 2897 3431 5564 7636 7701
7868 8037 9813
6th Prize Rs.50/-
0164 1853 2962 4736 6519 8098 9350
0222 1868 3288 4747 6537 8122 9382
0291 1990 3402 4869 6675 8144 9409
0354 1997 3466 5028 6767 8348 9592
0540 2007 3496 5174 6779 8385 9598
0669 2021 3846 5251 6780 8428 9612
0679 2126 3865 5270 6880 8433 9627
0949 2131 4172 5482 6906 8691 9754
1137 2132 4190 5609 6909 8772 9790
1138 2409 4216 5657 7063 8779 9947
1190 2484 4229 5798 7123 8935
1313 2510 4498 5874 7194 9023
1334 2744 4574 5902 7230 9101
1703 2805 4588 6329 7476 9225
1806 2812 4605 6459 7681 9258

DAY - LION SERIES Dr No:8
1st Prize Rs.50000/- 574418
2nd Prize Rs.7000/- 96980
3rd Prize Rs.3500/-
17688 28559 39306 41475 52823
63621 74887 85380 85874 96612
4th Prize Rs.200/-
2440 3102 3709 4136 4605 5054 7127
8618 9231 9467
5th Prize Rs.100/-
1516 2644 2974 4110 4562 6416 6494
7008 8776 9667
6th Prize Rs.50/-
0073 1790 3643 4621 5806 7335 8514
0313 2145 3736 4716 5859 7339 8537
0327 2153 3823 4800 6076 7371 8564
0481 2467 3903 4894 6124 7381 8700
0487 2487 3986 4968 6238 7441 8728
0623 2543 3989 5088 6261 7518 8785
0634 2761 4087 5119 6314 7521 8804
0698 2957 4129 5196 6482 7527 9339
0721 3060 4183 5230 6745 7541 9479
0763 3088 4235 5360 6835 7741 9480
0844 3142 4262 5372 6878 8300
0893 3321 4305 5454 6923 8356
0921 3491 4322 5631 6951 8476
1457 3579 4467 5673 6989 8488
1769 3629 4614 5782 7062 8494

## ఇసెట్-2022 కౌన్సెలింగ్

≫ కమిషనర్ నవీన్ మిట్టల్ గురువారం జారీ చేశారు. ఈసెట్-2022కు హాజరైన వారిలో 90.69 % మంది అర్హత సాధించిన విషయం తెలిసిందే. ఈ సెట్ పరీక్షకు 24,055 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 22,001 మంది హాజరయ్యారు. పరీక్షకు హాజరైన వారిలో 19,954 మంది (90.69శాతం) మంది అర్హత సాధించారు. మొత్తం 11 బ్రాంచ్‌ల్లో ప్రవేశాల కోసం ఈసెట్-2022 పరీక్షను నిర్వహించారు.

**షెడ్యూల్ వివరాలు..**

సెప్టెంబర్ 7 నుంచి 11 వరకు మొదటి విడత కౌన్సెలింగ్‌కు సంబంధించి విద్యార్థుల వివరాలను అప్‌లోడ్ చేస్తూ.. స్లాట్ బుక్ చేసుకోవాలి. సెప్టెంబర్ 09 నుంచి 12 వరకు సర్టిఫికెట్ వెరిఫికేషన్ ఉంటుంది. సెప్టెంబర్ 9 నుంచి 14 వరకు విద్యార్థులు వెబ్ ఆప్షన్లు ఇవ్వడానికి అవకాశం కల్పించారు. సెప్టెంబర్ 17న మొదటి విడత సీట్ల కేటాయింపు ఉంటుంది. సెప్టెంబర్ 17 నుంచి 22 వరకు సీటు పొందిన విద్యార్థులు ట్యూషన్ ఫీజు చెల్లించి.. ఆన్‌లైన్‌లో సెల్ఫ్‌రిపోర్టింగ్ చేయాలి. ఫైనల్ ఫేజ్ కౌన్సెలింగ్‌ను సెప్టెంబర్ 25న వివరాలను అప్‌లోడ్ చేసుకోవాలి. సెప్టెంబర్ 26న సర్టిఫికెట్ వెరిఫికేషన్ ఉంటుంది. సెప్టెంబర్ 25 నుంచి 27 వరకు వెబ్ ఆప్షన్లు ఇవ్వాలి. సెప్టెంబర్ 29న సీట్ల కేటాయింపు చేస్తారు. సెప్టెంబర్ 29 నుంచి అక్టోబర్ 7 వరకు ట్యూషన్ ఫీజు చెల్లించి సెల్ఫ్‌రిపోర్టింగ్ చేయాలి. సెప్టెంబర్ 30 నుంచి అక్టోబర్ 10 వరకు సీటు పొందిన కాలేజీల్లో విద్యార్థులు చేరాల్సి ఉంటుంది. సెప్టెంబర్ 30న ప్రైవేటు ఇంజనీరింగ్, బీ ఫార్మసీ కాలేజీలకు సంబంధించిన స్పాట్ అడ్మిషన్ల మార్గదర్శకాలను జారీ చేయనున్నట్టు నవీన్ మిట్టల్ తెలిపారు.

## తెలంగాణకు అవార్డు

≫ అగ్రస్థానంలోనే ఉన్నదని పేర్కొన్నారు. ప్రజలకు అత్యుత్తమ సేవలు అందించేందుకు సిఎం కెసిఆర్ నేతృత్వంలోని తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న కృషికి ఎకనామిక్ టైమ్స్ పురస్కారం మరో నిదర్శనమని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వ విధానాలపై విస్తృతమైన పరిశోధన చేసినో ఎకనమిక్ టైమ్స్' పత్రికకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రితో పాటు ఐటీ,పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్, తెలంగాణ భవన్ రెసిడెంట్ కమీషనర్ డాక్టర్ గౌరవ్ ఉప్పల్ ఉన్నారు.

# రాజా సింగ్ మళ్లీ అరెస్టు

≫ చేస్తున్నారు. మత ఘర్షణలు చోటు చేసుకునేలా ఆయన ప్రసంగాలు ఉన్నాయని, చాలా సార్లు ఒక మతాన్ని, వర్గాన్ని కించపరిచేలా రాజా సింగ్ వ్యాఖ్యలు చేశారని ఆయన తెలిపారు. మంగళ్‌హాట్ పోలీస్ స్టేషన్‌లో గతంలో రాజా సింగ్‌పై రౌడీ షీట్ ఉన్నట్లుగా ఆయన పేర్కొన్నారు. ఈ కేసుల ఆధారం చేసుకుని రాజా సింగ్‌పై పీడీ యాక్ట్ నమోదు చేసినట్టు పోలీస్ కమిషనర్ సివి ఆనంద్ వెల్లడించారు. అరెస్టుకు ముందు 32 పేజీల పీడీ యాక్ట్ డాక్యుమెంట్లను ఆయనకు అందించినట్లు కమిషనర్ వివరించారు. కాగా ఈ నెల 22వ తేదీన యూట్యూబ్ ఛానల్‌లో రాజా సింగ్ రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారని, మహ్మద్ ప్రవక్తపై అభ్యంతరకరంగా రాజా సింగ్ మాట్లాడారన తెలిపారు. పలు ప్రాంతాల్లో రాజాసింగ్ వ్యాఖ్యలతో ఘర్షణలు చెలరేగాయి. గతంలో ఘర్షణలకుత తావిచ్చే వ్యాఖ్యలు చేయవద్దని పోలీసులు సూచించారు. పోలీసుల సూచనలను పట్టించుకోలేదు. పదేపదే రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడంతో రాజాసింగ్‌పై పీడీయాక్ట్ నమోదు చేశారు. కాగా, తెలుగు రాష్ట్రాల చరిత్రలోనే ఒక ఎమ్మెల్యేపై పీడీ యాక్ట్ కింద కేసు నమోదు కావడం ఇదే తొలిసారి. ఇక 2004 నుంచి రాజా సింగ్‌పై 101 క్రిమినల్ కేసులు నమోదయ్యాయి. ఇందులో 18 మతపరమైన కేసులు ఉన్నాయి. వీటిలో కొన్ని సరైన సాక్ష్యాధారాలు లేక వీగి పోయాయి. మరి కొన్ని కోర్టు విచారణలోనే ఉన్నాయని సీవీ ఆనంద్ తెలిపారు.

**రాజాసింగ్‌కు మద్దతుగా దుకాణాలు మూసివేసిన వ్యాపారులు..**

ఎమ్మెల్యే రాజాసింగ్ ఆరెస్టుకు నిరసనగా బేగంబజార్ మార్కెట్ వ్యాపారులు బంద్ పాటించారు. రాజాసింగ్‌పై పీడీ యాక్టు నమోదు చేసి చర్లపల్లి జైలుకు తరలించడంతో బేగంబజార్,ముక్తార్‌గంజ్,మహారాజ్‌గంజ్, కిషన్‌గంజ్ తదితర మార్కెట్లలో ఉన్న వెయ్యి మంది వ్యాపారులు స్వచ్ఛందంగా దుకాణాలు మూసివేసి ఎమ్మెల్యేకు మద్దతుగా నిలిచారు. ముందు జాగ్రత్త చర్యగా అఫ్జల్‌గంజ్, షాహినాయత్‌గంజ్ పోలీసులు బందోబస్తును పర్యవేక్షిస్తున్నారు. మరోవైపు బిజెపి నాయకులు,కార్యకర్తలు ద్విచక్రవాహనాలపై వచ్చి తెరిచి ఉన్న దుకాణాలు మూసివేయాలని వ్యాపారులకు సూచిస్తున్నారు.

తెలుగు రాష్ట్రాలలోనే ఒక ఎంఎల్ఏపై పీడీ యాక్ట్ నమోదు కావడం ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. ఇంతకూ పీడీ యాక్ట్ అంటే ఏమిటీ దీనిని ఎలాంటి సందర్భాలలో ఉపయోగిస్తారు అసలు ఈ చట్టం ఉద్దేశం ఏంటో తెలుసుకుదామా. ప్రివెంటీవ్ డిటెన్షన్ యాక్ట్ (పిడీ యాక్ట్)ను మన దేశంలో 1950లో అమలులోకి తీసుకుని వచ్చారు. పేరు మోసిన నేరస్తులను ఒక సంవత్సరం పాటు జైలులో ఉంచడానికి పోలీసులు అమలు చేసే చట్టం ఇది. ఈ చట్టం ద్వారా ఒక వ్యక్తిని కనీసం మూడు నెలల నుంచి గరిష్టంగా 12 నెలల వరకు జైలులో నిర్బంధించ వచ్చు. విద్వేష పూరిత ప్రసంగం, అల్లర్లు, విచక్షణారహిత హింస, తీవ్రవాదం అంతరాష్ట్ర దొంగలు, హంతకులు, ఆన్‌లైన్ మోసగాళ్లు వ్యభిచార నిర్వహణ, మాదక ద్రవ్యాల ముఠాలు ఇలాంటి నేరాలకు పాల్పడే వారిపై పిడి యాక్ట్‌ను ప్రయోగిస్తారు.

# హిండిస్ ల్యాబ్‌లో పేలిన రియాక్టర్

≫ హిండీస్ ల్యాబ్ రసాయన పరిశ్రమలో బుధవారం సాయంత్రం 5గంటల సమయంలో ప్రొడక్షన్ బ్లాక్ -డీలో రియాక్టర్ భారీ శబ్దంతో పేలడంతో కిలోమీటర్ల మేర భూమి ఒక్కసారిగా కంపించింది. పరిశ్రమ నుండి భారీగా మంటలు ఎగిసిపడటంతో పాటుగా దట్టమైన పొగ కమ్ముకుని దుర్వాసన రావడంతో కార్మికులు ఉక్కిరిబిక్కిరయ్యారు. కాసేపటికి తేరుకొని నీళ్లు, ఫోమ్ చల్లి మంటలను అదుపులోకి తీసుకొచ్చే ప్రయత్నం చేశారు. అగ్నిమాపక శాఖ అధికారులు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని మంటలను పూర్తిగా అదుపులోకి తీసుకొచ్చారు. ఆ సమయంలో డి- బ్లాక్ లో సుమారు 8 మంది పనిచేస్తున్నారు. వీరిలో ప్రొడక్షన్ మేనేజర్ లక్ష్మీరెడ్డి, కెమిస్ట్ శుభన్, ఝార్ఖండ్ కు చెందిన హెల్పర్లు ఎండీ వహీద్ , మోహన్ లోహోర్(25), బల్దేవ్, రాజకుమార్, డి బ్లాక్ ఇంచార్జి వెంకట్రాంరెడ్డి తీవ్రంగా గాయపడ్డారు. వీరిందరినీ నార్కట్ పల్లిలోని కామినేని ఆసుపత్రికి తరలించారు. బల్దేవ్, లక్ష్మీరెడ్డి, శుభం ల పరిస్థితి కూడా విషమంగా ఉండటంతో మెరుగైన చికిత్స నిమిత్తం హైదరాబాద్ లోని ఓ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నట్లు పరిశ్రమ ప్రతినిధులు తెలిపారు. భారీ పేలుడు జరగడం, పొగ కొన్ని కిలోమీటర్ల వరకూ వ్యాపించడంతో వెలిమినేడు, పిట్టంపల్లి, బొంగోని చెర్వు, సుర్కంటిగూడెం వాసులు పెద్ద సంఖ్యలో పరిశ్రమ వద్దకు పెద్ద ఎత్తున తరలివచ్చారు. పరిశ్రమలోకి వెళ్లేందుకు ప్రయత్నించడంతో పోలీసులు వారిని పరిశ్రమ గేటు వద్దనే ఆపివేశారు. దీంతో యువకులు అందరూ ఒక్కసారిగా గేటును తోసుకుంటూ పరిశ్రమలోకి వెళ్లారు. ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని, రూ. కోటి పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఆందోళన చేస్తున్న వారిని పోలీసులు పంపివేశారు. ఘటన స్థలాన్ని నల్గొండ ఎస్పీ రెమా రాజేశ్వరి పరిశీలించారు. ప్రమాద వివరాలను, తీసుకున్న చర్యలను ఆమె అధికారులను, పరిశ్రమ ప్రతినిధులను అడిగి తెలుసుకున్నారు. ఈ ఘటనపై పూర్తి విచారణ జరిపి తగిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. ప్రతి ఒక్కరు చట్టానికి లోబడి పని చేయాలని, తమకు సహకరించి, విచారణ జరిగేలా చూడాలన్నారు. ఆర్డీవో జగన్నాథం,డిఎస్పీ వి నర్సింహారెడ్డిలు ఘటన స్థలాన్ని పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. వారి వెంట తహశీల్దార్ కృష్ణారెడ్డి, ఆర్ఐ రఫీ తదితరులు ఉన్నారు. పేలుడు జరిగిన ప్రొడక్షన్ బ్లాక్-డిలో సుమారు 32 వరకు రియాక్టర్లు ఉన్నాయని, గత రెండు రోజులుగా ద్రవ రూపంలో ఉన్న రసాయన సాల్వెంటును ఫిల్టర్ చేసే ప్రక్రియ కొనసాగుతోందన్నారు. ఈ ప్రక్రియ చివరి దశ అయిన ఏఎన్ఎల్డీ ప్రక్రియ కొనసాగుతున్న సమయంలో రియాక్టర్ ఒత్తిడికి గురై పేలడంతో మంటలు వ్యాపించి ఉండవచ్చని పరిశ్రమలో పని చేసే కార్మికులు తెలిపారు. పరిశ్రమలోని ప్రొడక్షన్ డి - బ్లాక్ కింది అంతస్తులో ఎడికేటర్ నట్ ఫిల్టర్ లో పేలుడు సంభవించడంతో మొదటి అంతస్తులో రియాక్టర్ లు ఉన్న ప్రాంతంలో ప్రమాద సమయంలో అక్కడ విధులు నిర్వహించే కార్మికులు, కెమిస్టులు ఏమయ్యారో తెలపాలని, వివరాలు వెల్లడించకపోవడంతో మృతి చెంది ఉండవచ్చని గ్రామస్థులు పేర్కొన్నారు.

## బిజెపి బహిరంగ సభకు అనుమతి 'నో'

≫ ప్రిన్సిపాల్ సభ నిర్వహణకు అనుమతి నిరాకరించారు. పోలీసుల నుంచి ఎలాంటి సమాచారం లేనందున అనుమతి రద్దు చేస్తున్నట్లు లేఖలో పేర్కొన్నారు. కాగా, బిజెపి నాయకులు ఇప్పటికే గ్రౌండ్ కోసం రూ.5లక్షలు చెల్లించారు. బండి సంజయ్ పాదయాత్ర ముగింపు సభకు బిజెపి జాతీయ అధ్యక్షుడు నడ్డా హాజరవుతున్నందున సభను ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నారు. ఈ నేపథ్యంలో మరోసారి కోర్టు మెట్లు ఎక్కేందుకు బిజెపి సిద్ధమవుతోంది. సభ నిర్వహించుకునేందుకు ముందు అనుమతి ఇచ్చి ఇప్పుడు రద్దు చేయడమేంటని బిజెపి నేతలు ప్రశ్నిస్తున్నారు. సిఎం కెసిఆర్ కావాలనే అడ్డుంకుంటున్నారని,కోర్టుకు వెళ్లి సభ నిర్వహణకు అనుమతి తెచ్చుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. ఎన్ని అడ్డంకులు సృష్టించినా ఒక రాజకీయ పార్టీగా ఈ బహిరంగ సభను నిర్వహించి తీరుతామని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి తెలిపారు. రాజ్యాంగం రాజకీయ పార్టీలకు తమ విధానాలను చెప్పుకునే హక్కును,ప్రజలను చైతన్యవంతం చేసే బాధ్యతను ఇచ్చిందన్నారు.



గురువారం న్యూఢిల్లీలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో భేటీ అయిన 2020 బ్యాచ్ ఐఎఎస్ అధికారులు

# 5 కీలక కేసులపై విచారణ

≫ నోటీసులు జారీచేసింది. ఈకేసులో నిందితుడికి ఎన్‌ఫోర్స్‌మెంట్‌కేస్ ఇన్‌ఫర్మేషన్ రిపోర్టు ఇవ్వకపోవడాన్ని సుప్రీంకోర్టు ప్రశ్నించింది. నేరారోపణలు నిరూపితం కానంతవరకూ ఎవరినీ దోషిగా పేర్కొనలేమని ఈకేసులో ఇది తిరోగమన దిశలో కనిపిస్తోందంటూ ప్రస్తావించింది. ఈ రెండు అంశాలపై కేంద్రంనుంచి వివరణకోరింది. అలాగే ప్రధాని నరేంద్రమోడీ జనవరి ఐదున పంజాబ్‌పర్యటనకు వెళ్లిన సందర్భంగా ఆయన కాన్వాయ్‌లోకి నిరసనకారులు రావడం, కాన్వాయ్‌నిలిచిపోవడం తెలిసిందే. ఇది భద్రతా ఉల్లంగనల కిందికి వస్తుందంటూ లాయర్స్ వాయిస్ అనే సంస్థ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ప్రధాని భద్రతా వ్యవస్థలో ఉల్లంగనలపై కోర్టు ఆద్వర్యంలో దర్యాప్తుచేయాలని ఆ సంస్థకోరింది. దీనిపై సానుకూలంగా స్పందించిన సుప్రీంకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తి జస్టిస్ ఇందు మల్హోత్రా నేతృత్వంలో దర్యాప్తు కమిటీని నియమించింది. ఈ విచారణను కూడా చీఫ్‌జస్టిస్ ఎన్వీరమణ గురువారం నిర్వహించారు. ఫిరోజ్‌పూర్ ఎస్ఎస్‌పి శాంతిభద్రతలను కాపాడే క్రమంలో తన విధినిర్వహణలో విఫలం చెందారంటూ ఇందుమల్హోత్రా కమిటీ సుప్రీంకోర్టుకు నివేదించింది. అంతేకాకుండా కమిటీ సూచించిన మేరకు ప్రధాని భద్రతకు తీసుకోవాల్సిన మరిన్న చర్యలను కూడా ఎన్వీరమణ ఆధ్వర్యంలోని బెంచ్ పరిగణనలోనికి తీసుకుంది. ఇక ఐదో కేసుగా 2002 గుజరాత్ అల్లర్లనేపథ్యంలో అప్పటి ముఖ్యమంత్రి నరేంద్రమోడీ తదితరులచుట్టు ఉచ్చుబిగించేందుకు తప్పుడు పత్రాలు సృష్టించారంటూ సామాజిక ఉద్యమకారిణి తీస్తా సెతల్వాద్‌ను అరెస్టుచేసారు. దాంతో బెయిల్‌కోరుతూ తీస్తా సెతల్వాద్ సుప్రీంకోర్టులో బెయిల్‌పిటిషన్ దాఖలుచేసారు. ఈ పిటిషన్‌కూడా జస్టిస్ ఎన్వీరమణ బెంచ్‌కు వచ్చింది. ఈనెల 22వ తేదీ విచారణలో సుప్రీంకోర్టు కేంద్రానికి నోటీసులు జారీచేస్తే తమకు మరికొంత వ్యవధికావాలని సుప్రీంకోర్టును కోరింది. దాంతో ఎన్వీరమణ బెంచ్ ఈకేసును ఆగస్టు 30కి వాయిదావేసింది.అలాగే హైదరాబాద్‌లో జర్నలిస్టు సొసైటీకి సంబంధించి దాఖలయిన కేసును కూడా సుప్రీం సిజె పరిష్కరించారు. సుదీర్ఘకాలంగా విచారణజరుగుతున్న ఈకేసులో జర్నలిస్టులు ఇప్పటికే భూమికి 1.37 కోట్లు చెల్లించారని, ఆభూమిని సొసైటీకి అప్పగించాలని చెపుతూ వారి ఇళ్లనిర్మాణాలకు అనుమతించాలనికూడా సుప్రీం చీఫ్‌జస్టిస్ ఉత్తర్వులు వెలువరించారు. ఈ తీర్పుపై ప్రభుత్వంతోపాటు పలు పాత్రికేయ సంఘాలు కూడా ఎంతో హర్షం వ్యక్తంచేసాయి.

## వారం - వర్జ్యం

**26-8-2022 శుక్రవారం**
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం, శ్రావణ మాసం, కృష్ణ పక్షం, కార్తి మఖ
చతుర్దశి ఉ.11-11; ఆశ్లేష సా.6-39
వర్జ్యం ఉ.6-22 ల 8-07
రా.కా.ఉ.10-30-12.00
యమగండం మ.3-00 ల 4-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
మ.12-24 ల 1-12 వ

## వార్తాఫలం

**మేషం:** అన్ని వ్యవహారాల్లో మీదే పైచేయిగా ఉంటుంది. ఆర్థికంగా బాగుంటుంది.

**వృషభం:** దేశాంతర ప్రయాణ సూచనలున్నాయి. శుభ వార్తలు వింటారు.

**మిథునం:** ఉన్నత విద్యావకాశాలు లభిస్తాయి. వాక్చాతుర్యంతో పనులు పూర్తి.

**కర్కాటకం:** ప్రముఖులతో పరిచయం. తీర్థ యాత్రలు చేస్తారు. గృహ యోగం.

**సింహం:** స్త్రీలకు బాగుంటుంది. రోజంతా ఉత్సాహంగా గడుస్తుంది.చర్చలు వాయిదా.

**కన్య:** వృద్ధుల ఆరోగ్యం మెరుగవుతుంది. వృత్తి కళాకారులకు ఆర్థిక ప్రోత్సాహం.

**తుల:** ఉద్యోగంలో ఒడుదుడుకులుంటాయి. కుటుంబంలో మనస్పర్థలు.

**వృశ్చికం:** శుభ కార్యాల్లో పాల్గొంటారు. భాగస్వామ్య వ్యాపారులకు సామాన్యం.

**ధనుస్సు:** అకారణంగా మనోవేదనకు లోనవుతారు. పేరు ప్రతిష్ఠలు లభిస్తాయి.

**మకరం:** ఆరోగ్య సమస్యలుంటాయి. చిరు వ్యాపారులకు బ్యాంకు రుణాలు మంజూరు.

**కుంభం:** ధర్మ రక్షణకై పాటుపడతారు. విద్యార్థులకు శుభ యోగం.

**మీనం:** స్త్రీలు స్థిరాస్తులు కొనుగోలు చేస్తారు. ఉద్యోగులకు పనివత్తిడి పెరుగుతుంది.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

## రాష్ట్రంలో తాజా కేసులు 298

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 25:** రాష్ట్రంలో కరోనా పాజిటివ్ కేసులు మళ్లీ పెరుగుతున్నాయి. గురువారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 298 కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది. ఇప్పటివరకు రాష్ట్రంలో 8,33,231పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమో దు కాలేదు.రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది. ఒక్క రోజులో 21,489మందికి కరోనా పరీ క్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,72,73,881మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు కరోనా నుంచి 8,26,704మంది కోలుకోగా (99.22 శాతం) గురువారం 435మంది కోలుకున్నారు, మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 2416కు చేరింది. గురువారం నమోదైన కేసుల్లో జిహెచ్ఎంసి పరిధిలో130కరోనా కేసులు నమోదయ్యాయి.

## హైకోర్టు ఓకే

≫ జనగామ జిల్లాలో బ్రేక్ పడింది. మూడు రోజుల పాటు ఉత్కంఠకు గురిచేసిన బండి సంజయ్ పాదయాత్రకు అనుమతి లభించింది. ఎట్టకేలకు హైకోర్టు నుంచి పాదయాత్రకు అనుమతి లభించడంతో కమలనాథుల్లో నూతనోత్సాహం నెలకొంది. ఎక్కడైతే పాదయాత్ర ఆగిపోయిందో జనగామ జిల్లా పాంనూరు నుంచి చేపట్టేందుకు సిద్ధమయ్యారు. రూట్‌మ్యాప్‌లో మార్పులు చేసి 27న భద్రకాళి అమ్మవారి పాదాల చెంతన పాదయాత్ర ముగించేలా షెడ్యూల్ ఖరారుచేస్తున్నారు. అదే రోజు మూడో విడత ప్రజాసంగ్రామ యాత్ర ముగియనుంది. హనుమకొండ ఆర్ట్స్ కాలేజీ మైదానంలో ఏర్పాటు చేసిన పాదయాత్ర ముగింపు సభను పెద్ద ఎత్తున నిర్వహించేందుకు ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. ఈ సభకు బిజెపి జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, ముఖ్యనేతలు హాజరుకానున్నారు.

## ఉపాధ్యాయ అవార్డులు

≫ మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన టిఎన్ శ్రీధర్ ఉండగా.. ములుగు జిల్లాకు చెందిన అబ్బాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన కందాల రామయ్య ఉన్నారు. మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా నాచారంలోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌కి చెందిన ప్రిన్సిపల్ సునీతా రావు కూడా జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికయ్యారు. ఆంధ్రప్రదేశ్ నుంచి కృష్ణా జిల్లాలోని అసన్‌రా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన డాక్టర్ రవవి అరుణ జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకి ఎంపికయ్యారు. వీరికి ఉపాధ్యాయుల దినోత్సవం అయిన సెప్టెంబర్ 5న ఢిల్లీలో అవార్డును ప్రధానం చేయనున్నారు. అవార్డు సందర్భంగా రూ. 50,000 నగదుతోపాటు రజతం మెడల్‌ను అందించనున్నారు.

వార్త


ఓర్పుగా ఆలోచించగలిగితేనే
చేయగలిగిందేదో చేయగలరు.

-ఫిలిప్స్

# సహాయం ముసుగులో స్వాహాస్వాములు!

అబ్బిగాడు బావిలో పడ్డాడంటే వాడు కట్టుకున్న పంచనాదే అన్నాడట వెనుకటికి ఎవరో. ఆపదలో ఒకరు అల్లాడుతుంటే దాన్ని ఎలా డబ్బు చేసుకుందామానేవారు ఉండడం దురదృష్టకరం. వారు చేస్తున్న పని ఎంత సంస్కారహీనమో వారి మనసుకు కూడా తెలియకుండా పోదు. అంతేకాదు రెక్కాడితే కానీ డొక్కాడని నిత్యం చేతుల కష్టంపై జీవనంసాగించేవారు అలాంటి నీచ కృత్యాలకు పాల్పడడం లేదు. అంతో ఇంతో డబ్బు ఉండి సంఘంలో గుర్తింపు ఉన్న కొందరు పెద్దలు వారి అనుచరులు ఇందుకు పాల్పడడం అత్యంత బాధాకరం. కష్టపడకుండా డబ్బు సంపాదించడం ఎలా అనేది అలాంటి వారి నిత్యాన్వేషణ. వారికి డబ్బే ప్రధానం. ఎవరు ఏమనుకున్నా, సిగ్గుఎగ్గువదిలి శవాల మీద డబ్బు ఏరుకున్నట్లు వ్యవహరిస్తారు. అలాంటి వారు దేశంలోనే కాదు ప్రపంచంలో అన్ని చోట్లా ఉన్నారు. వరదలు వచ్చినా, తుఫాన్‌లు వచ్చినా,ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు, ఆపదలు వచ్చినా సాటి మానవుడిగా స్పందించడం సహజం. ఎంతో మంది చిన్నా,పెద్ద తేడా లేకుండా ఆపదలో ఉండే వారిని ఆదుకోవాలని, తోచిన సహాయం చేస్తారు. తమ పేరు బయటపడకుండా గుప్తదానాలు చేసేవారు కొంద రైతే, మరికొందరు తమ పేరుతోనో, లేక తాము అభిమా నించే, ప్రేమించే పెద్దల జ్ఞాపకార్థం దానధర్మం చేస్తుం టారు. తాము కొద్దోగొప్పో ఇవ్వడమే కాకుండా రాత్రింబవళ్లు తిరిగి విరాళాలు సేకరించి ఆపదలో ఉన్నవారికి అందిస్తుంటారు. మానవుడిగా పుట్టినందుకు తోటి మనిషి ఆపదలో అల్లాడుతున్నప్పుడు తమశక్తి మేరకు సహాయం అందించడం కనీసధర్మం. ఉభయ రాష్ట్రాలకు సంబంధించి ఇలాంటివి నిర్వహించడంలో పార్టీలు, సంస్థలు, ఉద్యోగ సంఘాలు, ప్రజలు తమ వంతు కృషి చేసి సహాయ కార్యక్రమాలు నిర్వహిస్తూనే ఉంటారు. కానీ ఇదే సమయంలో కొందరు వ్యక్తులు, మరికొన్ని సంస్థలు స్వలాభాపేక్షతో మంచి, చెడు విచక్షణ మరచి బాధితుల పేరుతో చందాలు వసూలు చేసుకొని స్వాహా చేయడం జరుగుతూనే ఉంది. మరొకపక్క కృత్రిమ కొరత సృష్టించి నిత్యావసర వస్తువులను ఇష్టానుసారంగా ధరలు పెంచి ప్రజలను దోచుకొనే ప్రబుద్ధులు కూడా ఉన్నారు. కల్తీ సామ్రాట్‌లకు కొదవ లేదు. ఇలాంటి ఆపద సమయంలో అక్రమాలకు అడ్డే ఉండదు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కూడా పెద్దఎత్తున స్పందించి ఆపదలో ఉన్న వారిని ఆదుకునేందుకు సహాయ కార్యక్రమాలు చేపడుతుంటారు. అయితే ఈ సహాయ కార్యక్రమాల్లో కూడా కోట్లాది రూపాయల అవకతవకలు జరిగాయని ఆరోపణలు రావడం దురదృష్టకరం. ఇక కొన్ని స్వచ్ఛంద సంస్థలపై కూడా తీవ్ర ఆరోపణలు వెల్లువిరుస్తుంటాయి. కొందరు ఏ మేరకు వసూలు చేశారో? అందులో ఏ మేరకు బాధితులకు అందించారో స్పష్టమైన లెక్కలు ఉండవు కనుక బయటపడే అవకాశాలు లేవు. ప్రతిసారి ఈ సహాయ కార్యక్రమాల్లో అవకతవకలకు పాల్పడినా, విరా ళాలను భోంచేసినా తీవ్ర పరిణామాలు ఉంటాయని పాల కులు హెచ్చరిస్తూనే ఉంటారు. మోసాలతో సులభంగా డబ్బు సంపాదనకు అలవాటుపడినవారు కష్టపడడానికి ఇష్టపడరు. ఆపద వచ్చినప్పుడు ప్రకృతి సిద్ధమైన ఉపద్రవాలు వచ్చినప్పుడు,విషజ్వరాలు ప్రజారోగ్యంపై పంజా విసిరి ప్రజలను అతలాకుతలం చేసినప్పుడు వీరి ప్రవేశం ఏదోఒక రూపంలో జరుగుతూనే ఉంటుంది. స్వచ్ఛంధ సంస్థల పేరుతో వసూళ్లు చేసుకొని స్వాహాచేసే వారు కూడా లేకపోలేదు. అయితే అందరూ అలా చేస్తున్నారని చెప్పడం లేదు. ఇందులో సేవాదృక్పథంతో చేసేవారు ఉన్నారు. ఆ ముసుగులోనే స్వాహా స్వాములు చేరిపోతున్నారు. అడ్డుకోవడం అలవాటు అయితే మరో పనిచేయడానికి ఇష్టపడరు. భిక్షాటన అనేది పెట్టుబడిలేని వ్యాపారం. సర్వకాల సర్వావస్థలయందు ఇబ్బంది లేదు. దీనికి మోహమాటం, సిగ్గు, అభిమానం లాంటివి వదిలిపెట్టాలి. మొదలు ఇబ్బంది అయినా ఆ తర్వాత అందులో ఆదాయాన్ని అనుభవించడం అలవాటు అయితే మరోవృత్తిపై కన్నెత్తి చూడరు. ఇందులో కొందరు తమ పేరుమీద అడుక్కోలేనివారు ప్రకృతి సిద్ధమైన ఆపద వచ్చినప్పుడు విచ్చలవిడిగా వసూలు చేస్తుంటారు. ఇది ఐదారు దశాబ్దాలుగా జరుగుతున్నా ఎవరూ అదుపు చేయలేకపోతున్నారు. ఇందులో సేవాదృక్పథంతో చేసేవారు లేరని కాదు. కానీ ఈ స్వాహాస్వాములు కూడా ఎక్కువైపోతున్నారు. దీంతో సహాయం చేయాలన్న దాతల్లో తాము అందించే విరాళాలు చేరాల్సిన వారికి అందుతున్నాయా లేదా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఉభయ రాష్ట్రాల్లో వేలాది మంది దాతలున్నారు. వారికి మనసులో సహాయ సహకారాలు అందించాలని ఉంది. కానీ తాము అందించే సహకారం అసలైన అన్నార్తులకు అందుతుందా? లేదా అనే సందేహం మధ్య కొట్టుమిట్టాడుతున్నారు. ప్రభుత్వ పరంగా స్వాహాస్వాములపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయాలి. ఆ వసూళ్ల కార్యక్రమాలను క్రమబద్ధంచేయాలి. ప్రజలు ఇస్తున్న ప్రతిపైసా ఆపదలో అల్లాడుతున్న అన్నార్తులకు అందేలా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలి. విరాళాలు స్వాహా చేస్తున్న స్వాహాస్వాములపై కఠిన చర్యలు తీసుకోవాలి. చట్టపరంగానో, సాంఘికంగానో తీవ్రంగా నష్టపోతామన్న భయం వారిలో కలిగిస్తే తప్ప ఇలాంటివి ఆగే అవకాశాలు లేవు. ఈ విషయంలో నిర్లక్ష్యం చేస్తే దాతలకు కూడా తాము ఇచ్చే డబ్బు సద్వినియోగం కాదనే అనుమానాలు పెరుగుతాయి. నిజమైన సేవాసంస్థలు వ్యక్తులు వెళ్లి అడిగినా ఇవ్వలేని పరిస్థితులు నెలకొంటాయి. ఇది సమాజానికి ఏమాత్రం శ్రేయస్కారం కాదు.

నీ గురించి ప్రజలు
ఏమనుకోవాలని కోరుకుంటారో,
అలా కావటానికి
ప్రయత్నించడంలోనే
జీవితానికి సార్థకత ఉంది.



సోక్రటీస్

ఒక వ్యక్తి పేదరికాన్ని, సంపదను
నిర్ణయించేది ఆ వ్యక్తి సంపాదన
గాని, ఆదాయంగాని కాదు. అతడి
ఆదాయానికి, ఖర్చుకీ మధ్యలో
ఉన్న వ్యత్యాసం అంతే.



డేనియల్

## ప్రజావాక్కు

### ప్రధాన న్యాయమూర్తి ఆవేదన అర్థవంతం

ఎన్నికల్లో ఉచితహామీలు,తాయిలాలువిషయంపై సుప్రీంకోర్టు విచారిస్తున్న సందర్భంలో ప్రధానన్యాయమూర్తి జస్టిస్ రమణ వ్యక్తం చేసిన ఆవేదన నూటికినూరుపాళ్లు నిజం. ప్రస్తుత పరిస్థితిలో 'నేడుపోటీ చేసినాపది ఓట్లు సంపాదించలే నన్న' ఆయనవ్యాఖ్య ఎన్నికల తతంగాన్ని పూర్తిగా అవగతం చేసే వ్యాఖ్య.ఎన్నికలబరిలో పార్టీలేతప్ప,వ్యక్తికి ప్రాధాన్యత తగ్గిందన్నది సారాంశం. అలాగే పార్టీలన్నీ తాయిలాల ప్రకటనకు సానుకూలమేనని, కాబట్టి పార్లమెంట్‌లో ఆ విషయమై జరిగే చర్చవద్ద అద్భుతాలేమీ జరగవని చెప్పడంకూడా సరైన అంచనాయే.అలా ఆలోచించినప్పుడు ఉచితాలు, తాయిలాలు గురించికన్నా ఎన్నికలప్రక్రియని సంస్కరించడమే ప్రాధాన్య తాంశం కావాలి. ఎందుకంటే నడుస్తూన్న ఎన్నికలప్రక్రియ వల్ల ఆరోగ్యకరమైన ప్రజాస్వామ్యం, ప్రాతినిధ్యం సాధ్యం కావడంలేదు. నిజమైన ప్రజాభిప్రాయం ప్రతిబింబించేలా ఎన్నికలు జరగాలంటే వాటిని డబ్బు ప్రభావం, నేరప్రభావం నుండి ముందు తప్పించాలి. సామాన్యుడు కూడా పోటీలో ఉండగలగాలి.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

### సమాచారహక్కు చట్టం అమలు తీరు అధ్వానం

సమాచార హక్కుచట్టం ప్రజలచేతిలో వజ్రాయుధం లాంటిది. పాలనలో పారదర్శకత పెంచి, అవినీతిని నిర్మూలనకు బీజం వేసి, జవాబుదారీ తనం పెంచే ఈ చట్టం అమలులోకి వచ్చి సుమారు17సంవత్సరాలుఅవుతూఉన్నాప్రభుత్వం, సమాచార కమిషన్ ప్రజలకు అవగాహన కల్పించడంలో పూర్తిగా విఫలం అయినది. భారత ప్రభుత్వం అవినీతి లేని సమాజాన్ని నిర్మించాలనే తాపత్రయంతో అప్పటి యు.పి.యే ప్రభుత్వం గొప్ప చట్టమైన సమాచారహక్కు చట్టం అమలులోకి వచ్చింది. అన్ని రాష్ట్రాల్లో పకడ్బందీగా అమలవుతున్న ఈచట్టం మన రాష్ట్రంలో ఎందుకు పారదర్శకంగా అమలు చేయలేకపోతున్నారు.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### అసత్య ఆరోపణలు తగవు!

పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో ఎటువంటి అవినీతి, అక్రమాలు చోటు చేసుకోలేదని కేంద్రమంత్రి బిశ్వేశ్వర్‌టుడు రాజ్యసభకు తెలియచేశారు.అయితే గత ఎన్నికల ముందు ప్రధాని మోడీ, ఇతర బిజెపి నేతలు అందుకు విరుద్ధంగా గత తెలుగుదేశంప్రభుత్వంపై నిందలువేశారు.మోడీ గారు అయితేచంద్రబాబు పోలవరంప్రాజెక్టును ఏటిఎంలా వాడుకుంటున్నారని అభాండాలు వేశారు. ఇలా అనేక అంశాల్లో గత ప్రభుత్వంపై అసత్య ఆరోపణలు చేయడం తగదు.

-జి. రామకృష్ణ, ఏలూరుజిల్లా

### జలకాలుష్యాన్ని అరికట్టాలి

యాదాద్రి భువనగిరి జిల్లాలో మూసినది జలకాలుష్యం వలన పరివాహక ప్రాంతంలో నివసిస్తున్న లక్షలాది ప్రజలు, పశువుల,తీవ్ర అనారోగ్యానికి గురవుతున్నాయి.గత నలభై సంవత్సరాలనుండిఈప్రాంత ప్రజలు,పశువులు తాగునీటి అవసరాలను తీరుస్తున్నా మూసీ ప్రాంతం చెరువులు, నీటి కుంటలు నది కాలుష్యం కారణంగా విషతుల్యం అయిపోయాయి. అయినా వేరొక ప్రత్యామ్నాయం లేక ఈ కలుషిత నీటినే తాగుతూ అనేక అనారోగ్యాలను తెచ్చుకుంటున్నారు. ఈ ప్రాంతం ప్రజల కుతరచుగా డయేరియా,కలరావంటి వ్యాధులతోపాటు ఓస్టియోపోరోసిస్, మూత్రపిండాల వ్యాధులు, పేగుపూత, కాలేయ సంబంధిత వ్యాధులు ఎక్కువగా సంక్రమిస్తూ వారి జీవితాలను విచ్ఛిన్నం చేస్తున్నాయి. ఈ నీటిని తాగుతున్న పశువులు కూడా చిత్ర విచిత్ర వ్యాధుల బారినపడుతున్నాయి. ఈ నేపథ్యంలో మూసీ నదీజల కాలుష్యాన్ని తగ్గించడంతోపాటు పరివాహక ప్రాంతాల్లో జలవనరులను పరిరక్షించేందుకు కృషిచేయాలి.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### మట్టి ప్రతిమతో పర్యావరణ పరిరక్షణ

వినాయక చవితి ఉత్సవాలు నిర్వహించేందుకు ఊరూవాడా సిద్ధమైంది. ఈపండుగ వేళ మన సంప్రదాయాలను పాటిస్తూనే పర్యావరణ పరిరక్షణకు పూనుకోవాల్సిన తరుణమిది. పూజలు అందుకున్న గణనాథుని నీటిలో నిమజ్జనం చేయడం సంప్రదాయం. ప్లాస్టర్ ఆఫ్‌పారిస్, హానికరమైన రసాయనాలు అద్దిన విగ్రహాలను పూజించి నిమజ్జనం చేస్తే నీటి వనరులు కలుషితమవుతున్నాయి. దీంతోనీటిలో జీవించే పలురకాలైన ప్రాణులకు ప్రాణహాని పొంచిఉంది. ఇందుకు బదులుగా బంకమట్టి విగ్రహాలను పూజించి జలవనరులను కాలుష్యం కాకుండా కాపాడాలి. మన భక్తిజల ప్రాణుల ముప్పుకుకారణం కాకూడదు అనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తెరిగి మట్టి గణపతిని పూజిద్దాం.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### ఆలయాలను అభివృద్ధి చేయాలి

భారతదేశంలో పురాతన ప్రసిద్ధిచెందిన ఆలయాలను శిథిలావస్థకు చేరిన ఆలయాలను అభివృద్ధి చేయాలి. ఆధ్యాత్మిక ప్రదేశాలైన ఆలయాలు, మసీదులు, చర్చిలు, దాతల చందాలు, హుండీ ఆదాయం, ఇతరత్రా వచ్చిన డబ్బుతో భక్తులకు నచ్చిన విధంగా ఆలయాలను సంరక్షిస్తూ ప్రజల్లో ఆధ్యాత్మిక ధోరణి అలవాటు చేస్తే బాగుంటుంది. పిల్లల్లో కూడా ఆధ్యాత్మికతను పెంచాలి.

-డి.చాంద్‌బాషా, కర్నూలు

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ప్రజారోగ్యాన్ని పట్టించుకునేవారేరి?

**ఇరవై శాతంపైగా డాక్టర్లు స్పెషలిస్టులు ఏదోరకంగా విదేశాలకు వెళ్లి అక్కడే స్థిరపడుతున్నారు. ప్రస్తుత జనాభాకు అవసరం మేరకు వైద్యసేవలు అందించాలంటే కనీసం మరో ఐదారు లక్షల మందికిపైగా డాక్టర్ల అవసరం ఉంది. అందుకు అనుగుణంగా కాలేజీలు స్థాపించి డాక్టర్ కోర్సును ప్రోత్సహించినా, వారంతా ఇక్కడ సేవలు అందిస్తారనే విషయాన్ని స్పష్టంగా చెప్పలేం. ఇక్కడ ప్రజల డబ్బుతో వైద్యవిద్యను అభ్యసించి విదేశాలకు వెళ్లి మరింత నైపుణ్యాన్ని పెంచుకొని అక్కడ ప్రజలకు సేవలు అందించడానికి ఎందుకు ఉవ్విళ్లూరుతున్నారో పాలక పెద్దలు ఆలోచించాలి. వైద్యనిపుణులకు ఆ దేశాలు అందించిన సదుపాయాలు, జీతభత్యాలు భారత్‌లో సమకూర్చకపోవడమే ప్రధాన కారణమనేది జగమెరిగిన సత్యం.**

దామెర్ల సాయిబాబ

**ఒక్క మాట**

'అప్పిచ్చువాడు, వైద్యుడు ఎప్పుడు ఎడతెగక పారుయేరు....' లాంటి వసతులు ఉన్న ఊరినే నివాసానికి ఎంపిక చేసుకోవాలని ఏనాడో సుమతీశతకకారుడు చెప్పారు. వైద్యానికి ఎంత ప్రాముఖ్యత ఉందో అంతకుమించిన ఉదాహరణ చెప్పనవసరం లేదు. ప్రజారోగ్యం కోసం దేశవ్యాప్తంగా స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి లక్షలాది కోట్ల రూపాయలు వెచ్చించారు, వెచ్చిస్తూనే ఉన్నారు. జనారోగ్యమే మహాభాగ్యమంటూ, అదే ధ్యేయంగా అహర్నిశలు కృషి చేస్తున్నట్లు ఒకపక్క కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు చెప్తున్నా మరొకపక్క కేన్సర్, క్షయ, మెదడువాపు, స్వైన్‌ఫ్లూ, డెంగ్యూ, లాంటి వ్యాధులతోపాటు కరోనా,మంకీఫాక్స్ లాంటి కొత్తకొత్త రోగాలు కోరలు చాచి విజృంభించడంతో ప్రజలు విలవిల్లాడిపోతున్నారు. వాతావరణంలో మార్పులు సంభవించినప్పుడల్లా విషజ్వరాలు ప్రజారోగ్యంపై దాడి చేస్తూనే ఉన్నాయి. దేశవ్యాప్తంగా కోట్లాదిమంది ఈ విషజ్వరాల బారినపడి అల్లాడిపోతున్నారు. ఎన్ని ఆస్పత్రులు నిర్మించినా, సిబ్బంది సంఖ్యను ఎంత పెంచినా, ఎన్నిలక్షల కోట్లు వెచ్చించినా ఈ వ్యాధులను అదుపు చేయడంలో పాలక పెద్దలు విఫలమవుతున్నారనే చెప్పొచ్చు. ఉన్నత స్థాయిలో అవగాహన, ఆశ్రితపక్షపాతం,అవినీతి, నిర్లక్ష్యం, అసమర్థత కారణంగా ఆశించిన మేరకు లక్ష్యాన్ని చేరుకోలేకపోతున్నాం. దాహం అయినప్పుడు బావి తవ్వుకున్నట్లు రోగాలు వ్యాప్తి చెందిన తరువాత మన పాలకులు చేస్తున్న హడావిడి అంతాఇంత కాదు. పాత అనుభవాన్ని, భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకొని ముందస్తు ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోలేకపోవడం దురదృష్టకరం. మొన్న కరోనా రక్కసి విజృంభించిన తరుణంలో మన దేశంలో వైద్యఆరోగ్య వ్యవస్థ డొల్లతనం బయటపడింది. మందులు, మిగిలిన కనీస అవసరాలు తీర్చే సదుపాయలు, మౌలికవసతుల మాట అటుంచితే ప్రాణవాయువు అందక అనేకమంది ప్రాణాలు కోల్పోయారంటే ఎలాంటి పరిస్థితుల్లో ఈ వ్యవస్థ వుందో చెప్పకనే చెపుతున్నది. ఇక ఇప్పటికీ దేశవ్యాప్తంగా అనేక ప్రభుత్వ వైద్యశాలలో డాక్టర్లు అందుబాటులో ఉండడం లేదు. ఒకవేళ కొన్ని ఆస్పత్రుల్లో అవసరం మేరకు సిబ్బంది ఉన్నా మందులు ఉండవు. ప్రాణాపాయం నుండి కాపాడే అత్యవసర మందుల సంగతి అటుంచి కనీసం పెన్సిలిన్ లాంటి మందులు కూడా కొన్ని ఆస్పత్రుల్లో ఉండడం లేదు. ప్రతిదానికి బయటకు వెళ్లి కొనితెచ్చుకోమని చీటీలు రాసి ఇవ్వడం పరిపాటి అయిపోయింది. అంతేకాదు ప్రభుత్వ ఆస్పత్రిలో ఇచ్చే మందులు వాడితే రోగాలు తగ్గవనే అనుమానం రోజురోజుకు పెరిగిపోతున్నాయి. దీనికితోడు కొన్ని రాష్ట్రాల్లో ప్రభుత్వాలు కొనుగోళ్లు చేస్తున్నా మందుల విషయంలో జరుగుతున్న అవకతవకలు, వస్తున్న ఆరోపణలను కొట్టివేయలేం. వైద్య రంగానికి నిధుల కొరత కూడా తీవ్రంగానే ఉంది. డాక్టర్ల కొరతవల్ల రోగులుపడుతున్న ఇబ్బందులు అన్నీఇన్నీ కావు. సకాలంలో సరైన వైద్యసహాయం అందక ప్రాణాలు కోల్పోతున్నవారు కోకొల్లలు. వైద్యుల సంఖ్యాపరంగా ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రమాణాలు అందుకోవాలంటే 2030 నాటికి భారత్‌లో దాదాపు ఇరవై లక్షలకుపైగా డాక్టర్లు అవసరమని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. మౌలిక సదుపాయాలతోపాటు డాక్టర్లు, సిబ్బందిని భర్తీచేస్తే తప్ప ప్రభుత్వరంగంలో వైద్యం అందరికీ అందుబాటులోకి వచ్చే అవకాశాలు లేవు. ఇక ప్రైవేట్ వైద్యం బీదాబిక్కికే కాదు సామాన్యులకు అందుబాటులో లేకుండాపోయింది. రోగి జేబు చూసి చికిత్సచేసే దురదృష్టపు పరిస్థితులు దాపురించాయి. ఫైవ్‌స్టార్ ఆస్పత్రి కల్చర్‌లోకి అడుగుపెట్టే పరిస్థితిలో మామూలు ప్రజలు లేరు. ఒకవేళ తప్పని సరిగా వెళ్లవలసి వస్తే ఆరోగ్యం మెరుగుపడినా ఆర్థికంగా మాత్రం కోలుకోలేకపోతున్నారు. మామూలు జ్వరం వచ్చినా, యూరిన్, బ్లడ్ వంటి చేయగలిగిన పరీక్షలన్నీ రోగి ఆర్థికపరిస్థితిని బట్టి చేయిస్తున్నారు. అవసరమో లేదో రోగులకు తెలియదు కనుక ప్రశ్నించే అవకాశం లేదు. అందరూ ఇలానే ఉన్నారని చెప్పలేం కానీ అధిక శాతం ప్రైవేట్ ఆస్పత్రులు ఇదేరకమైన వ్యాపారమార్గంలో పయనిస్తున్నాయి. దారిద్ర్యరేఖకు దిగువనున్న కోట్లాది బడుగు వర్గాల కుటుంబాలకు ఈ వైద్యం అందుబాటులో లేదనే చెప్పొచ్చు. నగరాల్లో ప్రైవేట్, ప్రభుత్వ వైద్యం పరిస్థితి ఇలావుంటే గ్రామాల్లో ఎలావుంటుందో ఊహించుకోవచ్చు. వచ్చీరాని వైద్యంతో డాక్టర్లుగా చెలామణి అవుతూ తోచినమందులు ఇస్తున్నారు. ప్రైవేట్ ఆస్పత్రుల్లో అటెండర్లుగా, వార్డుబాయ్‌లుగా పనిచేసినవారు గ్రామాల్లో డాక్టర్లుగా బాహాటంగా బోర్డులు పెట్టుకుని వైద్యులుగా చెలామణి అవుతున్నారు. కనీసం మందుల పేర్లు రాయలేనివారు కూడా డాక్టర్ల జాబితాలో చేరిపోతున్నారు. చిన్నచిన్న ఆపరేషన్‌లు కూడా చేయడానికి వెనుకాడడం లేదు. అర్హతలేని ఇలాంటి వైద్యులు చేసే చికిత్సతో కొన్ని సందర్భాల్లో రోగుల ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయి. ఈ పరిస్థితి దేశవ్యాప్తంగా అంతకంతకు పెరిగిపోతుండడం ఆందోళన కలిగించే అంశం. ప్రపంచ ఆరోగ్యసంస్థ ఐదేళ్ల క్రితం విడుదల చేసిన నివేదిక ప్రకారం అల్లోపతి వైద్యం చేసే వారిలో యాభైఏడు శాతానికిపైగా ఎటువంటి విద్యార్హతలు లేవనే విషయం బయటపడింది. అలాగే వైద్యులుగా చెలామణి అవుతున్నవారిలో దాదాపు 19శాతం మందికి మాత్రమే అర్హత ఉన్నట్లు వెలుగుచూసింది. అలాగే అల్లోపతితోపాటు ఆయుర్వేదం, యునాని, సిద్ధ, యోగా విధానాల్లోని వైద్యులతో కలిపి దేశంలోని లక్షమంది జనాభాకు కేవలం ఎనభై మంది మాత్రమే ఉన్నారు. వారిలో సంబంధిత పట్టాకలిగిన అర్హులు లక్షకు ముప్ఫైఆరుమంది మాత్రమే.ప్రతియేడాది దాదాపు డెబ్బైవేల మందికిపైగా ఎంబిబిఎస్ పట్టాతో బయటకువస్తున్నారు.ఇందులో అధికశాతం ప్రైవేట్ విద్యాకళాశాలలో చదివినవారే.భారీగా పెరిగిన రుసుములు,ఇతరఖర్చులు పెట్టి డిగ్రీలు పొందినవారు ప్రభుత్వ రంగంలో కానీ, గ్రామీణ ప్రాంతాల్లో కానీ పనిచేయడానికి ఇష్టపడడం లేదు. ఇరవై శాతం పైగా డాక్టర్లు స్పెషలిస్టులు ఏదోరకంగా విదేశాలకు వెళ్లి అక్కడే స్థిరపడుతున్నారు.ప్రస్తుత జనాభాకు అవసరం మేరకువైద్యసేవలు అందించాలంటే కనీసం మరో ఐదారు లక్షల మందికిపైగా డాక్టర్ల అవసరంఉంది. అందుకు అనుగుణంగా కాలేజీలు స్థాపించి డాక్టర్ కోర్సును ప్రోత్సహించిన వారంతా ఇక్కడ సేవలు అందిస్తారనే విషయాన్ని స్పష్టంగా చెప్పలేం. ఇక్కడ ప్రజల డబ్బుతో వైద్యవిద్యను అభ్యసించి విదేశాలకువెళ్లి మరింత నైపుణ్యాన్ని పెంచుకొని అక్కడ ప్రజలకు సేవలు అందించడానికి ఎందుకు ఉవ్విళ్లూరుతున్నారో పాలక పెద్దలు ఆలోచించాలి. వైద్యనిపుణులకు ఆ దేశాలు అందించిన సదుపాయాలు, జీతభత్యాలు భారత్‌లో సమకూర్చకపోవడమే ప్రధాన కారణమనేది జగమెరిగిన సత్యం. ఆ కోణంలో చర్యలు తీసుకునేందుకు కేంద్ర పెద్దలు ఒక నిర్దిష్టమైన విధానాన్ని రూపొందించి ఆచరించేదిశగా అడుగులు వేయలేకపోవడం వైద్య రంగానికి ఈ దుస్థితి వస్తుందనేది కాదనలేని నిజం. ఇంకొకవైపు కనీస ప్రమాణాలు పాటించకుండా వైద్యకళాశాలు, ఆస్పత్రులు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి. ఉన్నతస్థాయిలో ఏదోరకంగా దక్షిణలు సమర్పించుకొని అనుమతులు పొంది కొన్ని మెడికల్ కాలేజీ యాజమాన్యాలు వ్యవహరిస్తున్నాయనే ఆరోపణలు ఉన్నాయి.చివరకు ఎంసెట్ ప్రశ్నాపత్రాలు సంపాదించి వైద్య విద్యలో ప్రవేశించి డాక్టర్లు అయిన ప్రబుద్ధులు ఎలాంటి వైద్యం అంది స్తారో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ప్రతిభావంతులైన పేద విద్యార్థు లకు వైద్యవిద్య అందని ద్రాక్షపండుగా తయారైంది. ఇక వ్యాధి నిర్ధారణ పరీక్షాకేంద్రాల వ్యవహారశైలి ఒక మిథ్యగామారిపోయింది. ఎలాంటి అనుమతులు పొందకుండా ఈ పరీక్షాకేంద్రాలు దేశ వ్యాప్తంగా లక్షల సంఖ్యలో నడుస్తున్నాయి. వీటిని క్రమబద్ధీకరణ చేసేందుకు ఒక నిర్దిష్టమైన చట్టరూపకల్పనకు చేస్తున్న ప్రయత్నాలు గత మూడు దశాబ్దాలుగా కొలిక్కిరాలేదనే చెప్పొచ్చు. కేంద్రప్రభుత్వం వద్ద ఏళ్లతరబడి పెండింగులో ఉన్నట్లు చెప్తున్నారు. వ్యాధిని సకాలంలో గుర్తించకపోవడం వల్ల జబ్బుముదిరి ప్రాణాలు కోల్పోతున్నవారు కోకొల్లలు. ఈ విషయంలో దక్షిణాసియాలోనే ఇతర దేశాలతో పోలిస్తే భారత్ పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నట్లు వ్యక్తం చేసింది. అధిక రక్తపోటు, మధుమేహం భారతీయుల పాలిట పెనుశాపాలుగా మారాయని, అవి హృద్రోగాలకు,అనేక వ్యాధులకు దారితీస్తున్నాయని హెచ్చరించింది. ఇప్పటికైనా పాలకులు ప్రజారోగ్యంపై ప్రత్యేకదృష్టిపెట్టాలి. ప్రజారోగ్యమే తమ ధ్యేయమని మాటల్లోనే కాదు చేతల్లో చూపాలి. ●

# బడుల బలోపేతానికి కృషి జరగాలి!

య.రాంప్రదీప్

కరోనా కాలంలో దేశవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగిందని వివిధ అధ్యయనాలు చెబుతున్నాయి. కేరళ, ఢిల్లీ, ఆంధ్రప్రదేశ్ వంటి ప్రాంతాల్లో ప్రభుత్వబడుల్లో మౌలిక సదుపాయాల కల్పనకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారు. హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రంలో కూడా ప్రభుత్వ పాఠశాలల్లో అనేక సదుపాయాలని కల్పించారు. ఎక్కడైతే బడుల్లో మౌలిక సదుపాయాలు ఉండి,విద్యార్థులకు అనుగుణంగా బోధనా సిబ్బంది ఉన్నారో, అక్కడ నాణ్యమైన విద్య అందుతుంది. ఇప్పటికీ దేశంలో నవోదయ, సైనిక పాఠశాలలకు ఆదరణ లభించడానికి మౌలిక సదుపాయాలతోపాటు, మంచి బోధనా సిబ్బంది ఉండటమే ప్రధాన కారణం. మిగతాఉద్యోగులతో పోల్చితే ప్రభుత్వఉద్యోగులకు సెలవులు ఎక్కువే. దీనికి తోడువీరి సంఖ్య ఎక్కువగా ఉంటుంది. ఇందులో కొందరు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ఇటువంటి వారివల్ల మిగతా వారికి కూడా చెడ్డపేరు వస్తుంది. పాఠశాలలపై సరైన పర్యవేక్షణ లేకపోవడంతో కొందరు ఉపాధ్యాయులు సక్రమంగా పనిచేయడం లేదు. అయితే పాలకులు వీరి నియంత్రణకు తీసుకొనే చర్యలుకూడా ఆశ్చర్యాన్ని కలిగిస్తున్నాయి.ఇటీవల నల్గొండ జిల్లాలోని దేవరకద్ర మండలంలో గుంటిపల్లి గ్రామంలోని పాఠశాల ప్రధానోపాధ్యాయుడిపై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో విజిలెన్స్ నివేదిక ఆధారంగా పాఠశాల విద్యాశాఖ జారీ చేసిన ఉత్తర్వులు యావత్ తెలంగాణా ఉపాధ్యాయ లోకాన్ని విస్మయానికి గురిచేసింది. ఆ ఉత్తర్వుల ప్రకారం విద్యాశాఖ పరిధిలో పనిచేసే ఉపాధ్యాయులందరూ యేటా ఆస్తుల వివరాలు ప్రకటించాలనీ, అదే విధంగా స్థిరచరాస్తుల క్రయవిక్రయాలకూ ముందస్తు అనుమతిని తప్పక తీసుకోవాలని తెలియచేస్తున్నాయి. విద్యాశాఖ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించే కోణంలో ఏమైనా ఉత్తర్వులు వెలువడితే ఉపాధ్యాయలోకం హర్షించేది. కానీ ఈ ఉత్తర్వుల వల్ల విద్యావ్యవస్థకు వచ్చే ప్రయోజనం ఏముంది? అనేదే మిలియన్ డాలర్ల ప్రశ్న. ఉపాధ్యాయులందరూ ప్రతీసంవత్సరం తమ జీతభత్యాలకు సంబంధించి ఇన్‌కంటాక్స్ సబ్మిట్ చేస్తూనే ఉంటారు. ప్రతీ ప్రాపర్టీ కొనుగోలు సమయంలో రిజిస్ట్రేషన్ ప్రక్రియలో వారి పేరుతోనే డాక్యుమెంటేషన్ ఉంటుంది. అవే వివరాలను అదనంగా ఇంకోకాగితంలో నిర్ణీత ఫార్మట్‌లలో ఉన్నతాధికారులకు అందచేస్తారు. ఆస్తుల వివరాలు చెప్పడం,




క్రయవిక్రయాలకు అనుమతి తీసుకోవడంతో సమస్యకు పరిష్కారం లభించినట్టేనా? అనేప్రశ్న తలెత్తుతుంది. కానీ అసలు సమస్య పాఠశాల సమయాన్ని వృథా చేస్తున్నారని కదా! పాఠశాల పనివేళల్లో ఉపాధ్యాయుడు విద్యార్థులకు అందుబాటులో ఉండడం లేదు.పాఠశాల పనివేళల్లో బోధన చేయకుండా, ఇతర వ్యక్తిగత పనులు, బిజినెస్‌లు, రియల్ దందాలు చేసే వారిని దారిలోకి తీసుకురావాలనే కదా అందరూ కోరుకునేది.సాధారణంగా ఏ ప్రభుత్వశాఖలోనైనా కొందరు తప్పులు చేస్తుంటారు. తప్పు చేసిన ఆ కొందరిపై శాఖాపరమైన చర్యలు తీసుకుని శిక్షించాలి. అది వదిలేసి, చెప్పి ఆస్తులు కొనండి, ఉన్న ప్రాపర్టీ చూపించండి అంటే దానివల్ల ఉపాధ్యాయలోకం మొత్తాన్ని ఏదో తప్పుడు వారిలా చిత్రీకరించడమే తప్ప మరోటికాదు అని ఉపాధ్యాయులు భావిస్తున్నారు. తెలుగు రాష్ట్రాల్లో ఉపాధ్యాయులను పర్యవేక్షించడానికి చాలా మండలాల్లో రెగ్యులర్ మండల విద్యాశాఖాధికారులు లేరు. ఒకరే రెండు లేదా మూడు మండలాల బాధ్యతలు చూస్తున్నారు. ఒక్కరు తప్పుచేస్తే అతన్ని శిక్షించి మిగిలిన వారిని క్రమశిక్షణలో ఉంచితే సరిపోతుంది. రెవెన్యూశాఖ, పోలీసుశాఖ, ఇరిగేషన్‌శాఖ, ఆరోగ్యశాఖ, రిజిస్ట్రేషన్‌శాఖ ఇంకా ఇతర ప్రభుత్వశాఖలకు ఇట్లాంటి ఉత్తర్వులు ఇవ్వనందున ఉపాధ్యాయులకే ఇటువంటి ఉత్తర్వులుఇస్తే ప్రజల్లోకి మరిన్ని తప్పుడుసంకేతాలు వెళ్తాయంటున్నారు ఉపాధ్యాయులు. అయితే తెలంగాణ ప్రభుత్వం క్షణాల వ్యవధిలో వీటిని వెనక్కి తీసుకుంది. ప్రభుత్వబడులు బాగుపడాలంటే ప్రభుత్వాలు కొన్ని చర్యలు తీసుకోవాలి. ప్రతియేటా వేసవిసెలవుల్లో బదలీలుచేపట్టాలి. ప్రతినెలా పదోన్నతులు కల్పించాలి. ఎవరైనా ఉపాధ్యాయులు దీర్ఘకాలిక సెలవులో ఉంటే, వారిస్థానంలో తాత్కాలికంగా వలంటీర్లని నియమించాలి.ఊరి జనాభా ప్రాతిపదికన అన్ని వసతులతో కూడిన ఒక పాఠశాల ఉండాలి. మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యలో కూడా సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రవేశపెట్టాల్సిన అవసరం ఉంది. అయితే ఈ మార్పులని దశలవారీగా అమలు చేయాలి. నూతన విద్యావిధానంలో నిధులు మంజూరు విషయంలో స్పష్టత లేదు. ప్రభుత్వాలు విద్యారంగానికి అధికంగా నిధులు మంజూరు చేయాలి. మాతృభాషకు ప్రాధాన్యత ఇస్తూనే, నాణ్యమైన ఆంగ్ల విద్యని అందించాలి. మౌలిక సదుపాయాల కల్పన, ఎప్పటికప్పుడు బోధనా సిబ్బంది నియామకం, నిరంతర పర్యవేక్షణ తదితర మార్గాల ద్వారా బడులని బలోపేతం చేయవచ్చు. ●

# భారత్ పేద దేశం కాదు.. పెద్దల పెన్నిధి

డాక్టర్ ఏనుగొండ నాగరాజు నాయుడు

స్విస్ బ్యాంక్ ప్రకారం భారత్ పేద దేశంకాదు. ధనికులు ఉన్న దేశం. ఎందుకంటే మన ధనికులు డబ్బులు దాచుకునేది ఆ బ్యాంకులోనే కదా. అయితే ప్రపంచ పేదలలో ఎక్కువ శాతం పెద్దలున్నది భారత్‌లోనేనని ప్రపంచ బ్యాంక్ మరొకపక్క చెబుతున్నది. ప్రపంచ పేదలలో ఒకటిబై నాలుగోవంతు పేదలు భారత్‌లోనే ఉన్నారని అంచనా వేశారు. ఒక విచిత్రమైన ఆర్థిక వ్యవస్థ మనది. కరోనా కాలంలో మన బిలియనీర్ల సంపద 30శాతం పెరగగా 75 మిలియన్ల భారతీయులు పేదరికంలోకి నెట్టివేయబడినారు. అమెరికా, చైనా తరువాత ఎక్కువ మంది బిలియనీర్లు ఉన్నదేశం మనది. వరల్డ్ ఇన్ ఈక్వాలిటీ రిపోర్ట్ ప్రకారం 2020లో మనదేశంలో సగటు జాతీయ ఆదాయం 204200 రూపాయలు ఉండగా దిగువ భాగాన ఉన్న అల్పాదాయ వర్గాల చేతిలో కేవలం సగటు ఆదాయం 53615 మాత్రమే. ఆక్స్‌ఫామ్ నివేదిక ప్రకారం 2020లో మనదేశ జీడీపిలో సంపన్నుల సంపద శాతం ఎక్కువగా ఉన్న దేశాలలో భారతదేశం ఒకటి. అత్యంత అసమానతలతో కూడిన దేశం భారతదేశం అని 157 దేశాలలో 95వ స్థానంలో మనదేశం ఉన్నదని సి.ఐ.ఎ ప్రపంచ ఫేస్‌బుక్‌లో తెలియచేసింది. హ్యాపీనెస్ ఇండెక్స్‌లోభారత ప్రజలు 153 దేశాలలో 144వస్థానంలో ఉన్నారు. తాగేందుకు మంచినీళ్లు కూడా లభించని దేశాలలో మనదేశం 122 దేశాలలో 120వ స్థానంలో ఉన్నది. ఉప్పొంగే జీవనదులు ఏమైనాయో తెలియదు. ఐదు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా పెరుగుతున్న ఆదాయాలు ఎటుపోతున్నాయో అర్థంకావడం లేదు. 2020లో ఆక్స్‌ఫామ్ నివేదిక ప్రకారం మనదేశంలో ఒకే ఒక్కశాతం జనాభా దగ్గర 42.5 శాతం సంపద ఉండగా 50 శాతం జనాభా దగ్గర కేవలం 2.8 శాతంసంపద ఉంది. గ్లోబల్ హంగర్ ఇండెక్స్ ప్రకారం మనదేశం 107 దేశాలలో 94వస్థానంలో ఉంది. అంటే దేశం ఆకలితో అలమటిస్తూపోతున్నది. స్వాతంత్ర్య అమృత మహోత్సవాలు మాత్రం ఘనంగా జరుపుకుంటున్నాము. 1990 లో మన దేశ స్థూల జాతీయ ఉత్పత్తిలో ఒక్కశాతం మాత్రమే కలిగి ఉన్నా బిలియనీర్ల సంపద 2021 నాటికి 22శాతానికి



పెరిగింది. 2000లో మనదేశంలో తొమ్మిది మంది మాత్రమే బిలియనీర్లు ఉండగా 2020నాటికి 40 మందికి పెరిగారు. మన బిలియనీర్ల సంపద మన పేదలకు పంచితే ఒక్కొక్కరికి మూడు లక్షల 20 వేల రూపాయలు వస్తుందని నిపుణుల అంచనా. బిలియనీర్ల సంపద మనదేశ ప్రజల 140 కోట్ల మంది తలరాతలు రాసే వార్షిక బడ్జెట్ కన్నా ఎక్కువగా ఉంది. కార్పొరేట్ ప్రపంచీకరణ అనుకూల ప్రభుత్వ విధానాలవలన మిలియనీర్లు రాత్రికిరాత్రే బిలియనీర్లు అవుతున్నారు. ఒకవైపు మనదేశం బిలియనీర్ల రాజ్యంగా మరొకవైపు నిరుపేదల దేశంగా ఉన్నది. మన దేశంలో కరోనా కాలంలో 953 భారతీయ ధనికులు కూడగట్టు కున్న ఆస్తి సగటు ఐదువేల కోట్ల రూపాయలుగా ఉన్నది. ఇది మన దేశ స్థూల జాతీయ ఉత్పత్తిలో ఒకటిబై నాలుగోవంతు. మరొకవైపు పేదరికం నిరుద్యోగం ఆదాయ అసమానతలు పెరిగి పోతున్నాయి. సగభాగం జనాభా వస్తు సేవల మార్కెట్లో పాలు పంచుకునే విధంగా లేరు. అనగా వారికి కొనుగోలుశక్తి లేదు. మనదేశం మాత్రం ప్రపంచ దేశాల్లోనే అగ్రగామి దేశంగా స్థూల జాతీయ ఉత్పత్తిలో రెండవ స్థానంలో ఉన్నాం. నూరు దేశాలకు అప్పులిచ్చిన దేశం మనది. అనేక రంగాలలో వివిధ ఉత్పత్తులలో అగ్రగామి దేశంగా ఉన్నది. ప్రపంచ కుబేరులలో మనవారు మూడు నాలుగుస్థానాల్లో ఆక్రమించుకున్నారు. వాస్తవంగా భారతదేశం పేదదేశం కాదు నిరుపేదలు ఉన్నదేశం. స్థూల జాతీయ ఉత్పత్తిలో ప్రజలకు భాగస్వామ్యంలేక అంటే ఉపాధి అవకాశాలులేక ఆదాయాలు లేక పేదరికం లోకిపోతున్నారు. మిలియనీర్లు మాత్రం బిలియనీర్ల అవుతున్నారు. ఇదే పెట్టుబడులు మాయాజాలం. దేనిపై పెట్టుబడులు చేస్తున్నారో ఏ వస్తు సేవలను ఉత్పత్తి చేస్తున్నారు? అసలు ఉత్పత్తులు జరిగేది శ్రామి కులతోనేనా? యంత్రాలతోనేనా? గణనీయంగా యంత్రాలతో ఉత్పత్తి చేసి జాతీయ ఆదాయాలు పెరిగితే అదే దేశాభివృద్ధి అనుకొని పాలకులు పండగ చేసుకుంటుంటే నిరు పేదలు మాత్రం ఎండిన కడుపులతో ఆకలి దప్పికలతో అల్లాడు తున్న దేశం మనది. అయితే మన పాలకులు మాత్రం అప్పుడ ప్పుడు అక్రమంగా మన కుబేరులు స్విస్ బ్యాంకుల్లో దాచుకున్న డబ్బులు తెచ్చిపేద ప్రజల అకౌంట్లలో జమచేస్తారని ఆశలు రేపుతూనే ఉన్నారు. ●

# ఇమ్రాన్‌ఖాన్‌కు ఉగ్రవాద కేసుల కోర్టు బెయిల్ మంజూరు!



**ఇస్లామాబాద్, ఆగస్టు 25:** పాకిస్తాన్ మాజీ ప్రధానమంత్రి ఇమ్రాన్‌ఖాన్‌కు అక్కడి కోర్టు బెయిల్‌మంజూరుచేసింది. యాంటిటెర్రరిజమ్ చట్టంపరిధిలో ఇమ్రాన్‌పై అక్కడి అధికారులు కేసులునమోదుచేసారు. ఇస్లామాబాద్ ర్యాలీలో ఒక మహిళా జడ్జిని, సీనియర్ పోలీస్ అధికారులపై హెచ్చరికలుచేస్తూ మాట్లాడినందుకుగాను ఈ కేసులు నమోదుచేసారు. సెప్టెంబరు ఒకటవ తేదీ వరకూ ఇమ్రాన్‌కు తాత్కాలిక బెయిల్ మంజూరుచేసారు. ఇమ్రాన్ తన ర్యాలీలో న్యాయవ్యవస్థను, పోలీస్ అధికారులను కూడా దూషించారని, అలాగే ప్రభుత్వ సంస్థలపైనా అనుచిత విమర్శలుచేసారని కేసులు నమోదుచేసారు. కోర్టు న్యాయమూర్తి రాజా జవాద్ అబ్బాస్ హసన్ పాక్ పిటిఐ పార్టీ అధినేతకు సెప్టెంబరు ఒకటవ తేదీవరకూ బెయిల్ మంజూరుచేస్తున్నట్లు ఉత్తర్వులు జారీచేసారు. అంతేకాకుండా ఇమ్రాన్ లక్షరూపాయలు పూచీకత్తు చూపించాలని ఆదేశించారు. కోర్టుకు వచ్చేసరికే ఇమ్రాన్ తరపున బెయిల్ దరఖాస్తును న్యాయవాదులు ప్రతిపాదించారు. తనపై ప్రతీకారేచ్ఛతోనే పోలీసులు ఉగ్రవాద నిరోధక చట్టం కింద కేసులునమోదుచేసారని ఆయన తరపున న్యాయవాదులు ప్రస్తావించారు. ఇమ్రాన్‌ను అరెస్టుచేసే అవకాశం ఉండటంతో పిటిఐ పార్టీ తమ మద్దతుదారులను వీధుల్లోకి రావాలని కూడా పిలుపునిచ్చింది. ఇస్లామాబాద్‌లోని ఫెడరల్ జ్యుడీషియల్ కాంప్లెక్స్‌లో సెక్యూరిటీని కూడా పటిష్టంచేసారు. 69 ఏళ్ల ఇమ్రాన్ ఖాన్‌పై స్థానిక పోలీసులు ఉగ్రవాద వ్యతిరేక చట్టం సెక్షన్ ఏడు ప్రకారం కేసునమోదుచేసారు. ఇక మహిళా న్యాయమూర్తి, కొందరు సీనియర్‌పోలీసు అధికారులను దూషించారని ఆయనపై అభియోగాలు నమోదయ్యాయి. ఖాన్ కోర్టుకు హాజరవుతున్న సందర్భంగా ఫెడరల్ జ్యుడీషియల్ కాంప్లెక్స్, పోలీసులు మొత్తం కోర్టు కాంప్లెక్స్ చుట్టూ బందోబస్తు నిర్వహించారు. తన ప్రసంగంలో ఖాన్ పోలీస్ అధికారులు, ఒక మహిళామెజిస్ట్రేట్‌పై కేసులు నమోదుచేస్తామని, పాకిస్తాన్ ఎన్నికల సంఘం, రాజకీయ ప్రత్యర్థులు కూడా తనపై రాజకీయ కక్షలకు పూనుకుంటున్నారని ఆరోపించారు. న్యాయవ్యవస్థకూడా తన పట్ల వివక్షతో వ్యవహరిస్తూ అధికారపక్షపాతిగా కొనసాగుతోందని ఆరోపించారు. అదనపు జిల్లా సెషన్స్ జడ్జి జెబా చౌదరిని కూడా మాజీ ప్రధాని హెచ్చరించారు. తన అనుయాయి గిల్‌కు రెండురోజుల రిమాండ్ ఆదేశించడంపై ఆయన ఆగ్రహం వ్యక్తంచేస్తూ ఆమె ఇందుకు సంబంధించి భవిష్యత్ పరిణామాలు ఎదుర్కొనాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఇస్లామాబాద్ ఐజి, డిఐజిలను కూడా ఇమ్రాన్ హెచ్చరించారు. మేం మిమ్మల్ని వదిలిపెట్టే ప్రసక్తేలేదంటూ హెచ్చరికలుచేసారు. మూడురోజులపాటు రక్షణాత్మక బెయిల్ మంజూరు గడువు తీరడంతో మళ్లీ బెయిల్‌పొందేందుకు ఈ ఇద్దరు ఉన్నతాధికారులే బాధ్యులని ఇమ్రాన్ వాదించారు.



## ఒకే వ్యక్తికి ఒకేసారి కరోనా, మంకీపాక్స్, హెచ్ఐవి!

**రోమ్, ఆగస్టు25:** కరోనా మహమ్మారి, మంకీపాక్స్ ప్రపంచాన్ని ఆందోళనకు గురిచేస్తోన్న సమయంలో వైద్య సిబ్బంది చేతికి ఒక కీలక కేసు వచ్చింది. ఇటలీకి చెందిన 36 యేళ్ల వ్యక్తికి ఒకే సమయంలో కరోనావైరస్, మంకీపాక్స్, హెచ్ఐవి సోకినట్లు గుర్తించారు. జర్నల్ ఆఫ్ ఇన్ఫెక్షన్‌లో ప్రచురితమైన నివేదిక ద్వారా ఈ విషయం వెలుగులోకి వచ్చింది. ఆగస్టు 19న ఈ కేసు గురించి దానిలో ప్రచురితమైంది. ఇటలీకి చెందిన సదరు బాధితుడు ఐదురోజులపాటు స్పెయిన్ పర్యటనకు వెళ్లారు. వెళ్లి వచ్చిన తొమ్మిది రోజులకు ఆ వ్యక్తికి జ్వరం, గొంతునొప్పి, తలనొప్పి, తొడ దగ్గర ప్రాంతంలో వాపు కనిపించాయి. ఆ లక్షణాలు కనిపించిన మూడు రోజుల తర్వాత కరోనా పాజిటివ్‌గా తేలింది. అనంతరం దద్దుర్లు, పొక్కులు రావడం ప్రారంభమైంది. దాంతో వెంటనే ఆసుపత్రికి వెళ్లగా వైద్యులు అతడిని అంటువ్యాధుల చికిత్సా విభాగానికి తరలించారు. కాలేయం, ప్లీహం మీద పడిన ప్రభావాన్ని గుర్తించారు. అతడిని పరీక్షించగా మంకీపాక్స్ సోకినట్లు తెలిసింది. అలాగే హెచ్ఐవి పాజిటివ్‌గా ఉన్నట్లు తేలింది. జీనోమ్ సీక్వెన్స్‌లో అతడు ఒమిక్రాన్ సబ్ వేరియంట్ బిఎ.5.1 బారినపడినట్లు వెల్లడయిందని ఆ నివేదిక పేర్కొంది. ఇక ఆ వ్యక్తి కరోనా టీకా రెండు డోసులు వేయించుకున్నారు. కొవిడ్, మంకీపాక్స్ నుంచి కోలుకుని ఒక వారం తర్వాత అతడు ఆసుపత్రి నుంచి డిశ్చార్జి అయ్యారు. హెచ్ఐవికి మాత్రం చికిత్స పొందుతున్నారు. రోగ నిర్ధారణ సమయంలో పలు విషయాలు పరిగణనలోకి తీసుకునేందుకు ఈ తరహా కేసులు కీలకంగా మారతాయని పరిశోధకులు వెల్లడించారు. ఇప్పటివరకు ఇలా ఒకేసారి మూడు వైరస్‌లు సోకిన ఘటన ఇదొకటేనని, మూడింటి బారినపడటం వల్ల అనారోగ్యం తీవ్రమవుతుందనేదానికి తగిన ఆధారాలు లేవని తెలిపారు.

## ఒక్కరోజులో కరోనా కేసులు 10,725,మృతులు 36 దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,43,78,920

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్‌ఆగస్టు25:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 10,725కేసులు నమోదయ్యాయి.36మంది మరణించారు.ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,43,78,920కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,37,57,385మంది కోలుకోగా 94,047మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,27,488కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.60 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది.మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 80,89,389కి చేరగా,79,28,603మంది వరకు కోలుకున్నారు. 1,48,208మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 67,47,371కి చేరింది.అందులో 66,68,406మంది కోలుకున్నారు.70,728మంది మరణించారు.



## ఇడి విస్తృత అధికారాల అంశంపై సుప్రీం కీలక నిర్ణయం

**న్యూఢిల్లీ, ఆగస్టు 25:** ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌కు విస్తృత అధికారాలను ఇచ్చే మనీలాడరింగ్ చట్టాన్ని సమీక్షించాలని దాఖలైన పిటిషన్‌పై సుప్రీంకోర్టు విచారణకు స్వీకరించింది. దీనిపై చీఫ్ జస్టిస్ ఎన్వీ రమణ విచారణ నిర్వహించారు. ఇడి అధికారాలకు సంబంధించి గతంలో ఇచ్చిన తీర్పులో రెండు అంశాలను సమీక్షించాల్సి ఉందని ధర్మాసనం అభిప్రాయపడింది. ఇసిఐఆర్‌ను ఇవ్వకపోవడం, నిందితుల అమయకత్వాన్ని పరిగణనలోకి తీసుకోవడాన్ని తిరస్కరించే అంశాలను పునః సమీక్షించాల్సి ఉందని పేర్కొంది. నగదు చలామనీ నిరోధక చట్టం ద్వారా ఇడికీ లభించిన అధికారాలను సమర్థిస్తూ సుప్రీం కోర్టులో జస్టిస్ ఖన్విల్కర్ నేతృత్వంలోని బెంచ్ జులైలో తీర్పును వెలువరించింది. ఈ తీర్పును సమీక్షించాలని కోరుతూ కాంగ్రెస్ నేత కార్తీ చిదంబరం పిటిషన్ దాఖలు చేశారు. ఈ కేసుకు సంబంధించి సోలిసిటర్ జనరల్ తుసార్ మెహతా తన వాదనలు వినిపిస్తూ, తీర్పు మొత్తాన్ని పునః సమీక్షించడాన్ని వ్యతిరేకించారు. అదే సమయంలో తీర్పులోని రెండు అంశాలకు సంబంధించే నోటీసులను పరిమితం చేయాలని వాదించారు. మరోవైపు కార్తీ చిదంబరం తరపున సీనియర్ లాయర్ కపిల్ సిబల్ వాదనలు వినిపించారు.

## పెగాసస్ ఇష్యూపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు

న్యూఢిల్లీ, ఆగస్టు 25: దేశవ్యాప్తంగా దుమారం రేపిన పెగాసస్ స్పై వేర్‌పై సుప్రీంకోర్టు నియమించిన త్రిసభ్య కమిటీ గురువారం నివేదికను సమర్పించింది. కమిటీ ఇచ్చిన నివేదికను జస్టిస్ ఎన్వీ రమణ నేతృత్వంలోని జస్టిస్‌లు సూర్యకాంత్, హిమా కోహ్లీలతో కూడిన త్రిసభ్య ధర్మాసనం పరిశీలించింది. కమిటీ ఇచ్చిన నివేదిక ప్రకారం ఇప్పటి వరకు 29 ఫోన్‌లను పరిశీలించగా, వాటిలో 5 ఫోన్‌లలో మాల్ వేర్ ఉందని తేలిందని అయితే అది పెగాసస్ అని చెప్పేందుకు రుజువులు లేవని కమిటీ స్పష్టం చేసిందన్నారు. కమిటీ ఇచ్చిన నివేదికలు 3 భాగాలుగా ఉన్నాయని ఈ సందర్భంగా సిజెఐ నివేదికలో కొంత భాగాన్ని చదివి వినిపించారు. ఇందులో టెక్నిలకల్ కమిటీ 2 నివేదికలు, సుప్రీంకోర్టు మాజీ జడ్జి రవీంద్రన్ మరో నివేదిక ఇచ్చారని వెల్లడించారు. మాజీ న్యాయమూర్తి జస్టిస్ రవీంద్రన్ నేతృత్వంలో ఇచ్చిన సీల్డ్ కవర్ నివేదికను ధర్మాసనం తెరిచి చదివి వినిపించింది. పెగాసెస్ నివేదికలో కొంత భాగం గోప్యత, ప్రైవేట్ సమాచారాన్ని కలిగి ఉందని అందువల్ల, సాంకేతిక కమిటీ నివేదికలో కొంత భాగం గోప్యత, ప్రైవేట్ సమాచారాన్ని కలిగి ఉందని అందువల్ల, సాంకేతిక కమిటీ నివేదికలు బహిరంగ పరచకపోవడం మంచిదని కమిటీ అభిప్రాయపడింది. విచారణకు ప్రభుత్వం సహకరించలేదని కమిటీ తన నివేదికలో పేర్కొంది. ఈ సందర్భంగా రవీంద్రన్ నివేదిక పలు సూచనలు చేసింది. చట్టవిరుద్ధమైన నిఘా, సైబర్ దాడుల నుంచి పౌరులను రక్షించడానికి కొత్త చట్టాలు, చర్యలను తీసుకోవాలని సూచించింది. కొన్ని మాల్వేర్‌లు దుర్వినియోగం అవకాశం ఉన్నందునా నిఘాపై చట్టాలకు సవరణ చేయాలని కమిటీ సిఫార్సు చేసింది. అక్రమంగా నిఘా పెట్టే ప్రైవేట్ సంస్థలపై చర్యలు తీసుకోవాలని సూచించింది. సైబర్ దాడులను పరిశోధించడానికి మరియు దేశంలోని సైబర్ సెక్యూరిటీ నెట్‌వర్క్‌ను బలోపేతం చేయడానికి ప్రత్యేక దర్యాప్తు సంస్థ ఉండాలని అభిప్రాయపడింది. ఈ అంశంలో పౌరుల ఫిర్యాదులు స్వీకరించేందుకు ప్రభుత్వం ఒక యంత్రాంగాన్ని రూపొందించాలని కమిటీ పేర్కొంది. ఈ నివేదికను సుప్రీంకోర్టు వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేస్తామని సిజెఐ చెప్పారు.

## అనర్హతవేటుపై నాకేమీ సమాచారం లేదు

### జార్ఖండ్ సిఎం హేమంత్‌సోరెన్

**రాంచి, ఆగస్టు 25:** ఎన్నికలసంఘం తనపై అనర్హత వేటు వేసిందన్న వార్తలు మీడియాలోప్రచారం అవుతున్నాయని, వాస్తవానికితనకు అధికారికంగా ఎలాంటి సమాచారం లేదని జార్కండ్ సిఎం హేమంత్‌సోరెన్ పేర్కొన్నారు. ఎమ్మెల్యేగా తనపై అనర్హతవేటు వేసినట్లు విస్తృత ప్రచారంజరుగుతున్నదని అధికారికంగా తనకు ఎలాంటి వర్తమానంలేదని ఆయన పేర్కొన్నారు. ప్రత్యేకించి బిజెపి తనపై ఇలాంటి విషప్రచారంచేస్తోందని ఆరోపించారు. ఒకవేళ అదే నిజమయినా మధ్యంతర ఎన్నికలు కావాలని కోరతామని ఆయన అన్నారు. బిజెపి నాయకులు బిజెపి ఎంపి, ఆయన పప్పెట్‌లా వ్యవహరించే జర్నలిస్టులు కొందరు ఎన్నికల సంఘం నివేదికను వారే రూపొందించి ప్రచారంచేస్తున్నారని,



లేనిపక్షంలో అది ఒక సీల్డ్‌కవర్ నివేదికగా వస్తుందని ఆయన అన్నారు. అసెంబ్లీకి మధ్యంతర ఎన్నికలు డిమాండ్‌చేస్తున్నారని, అందుకు తాముసైతం సిద్ధమేనని చెప్పారు. 81 స్థానాలకుఅసెంబ్లీని రద్దుచేసి మధ్యంతర ఎన్నికలు నిర్వహించేందుకు బిజెపి కుట్రలుచేస్తోందన్నారు. జెఎంఎంతో కలిసి ప్రభుత్వం ఏర్పాటుచేసిన కాంగ్రెస్ ఈ సందర్భంగా సోరెన్‌కే మద్దతుపలికింది. గవర్నర్ ఇందుకు సంబంధించి నిర్ణయం తీసుకోవాలని, సీల్డ్‌కవర్ ఏదీ తనకు రాలేదని సిఎం చెప్పారని కాంగ్రెస్ నేత ఆలంగిర్ ఆలమ్ పేర్కొన్నారు. సోరెన్‌పై అనర్హత వేటుపడితే కొత్త నేతను తెరపైకి తెస్తారా అన్న అంశంపై మాట్లాడుతూ సోరెన్ మళ్లీ సిఎంగా ప్రమాణంచేసి కొత్తగా ఎన్నికలకు వెళతారని అన్నారు. కాంగ్రెస్‌పార్టీపరంగా హేమంత్‌సోరెన్ సిఎంగా కొనసాగాలనే కోరుతున్నదని, అందుకు తగిన సంఖ్యాబలం తమకు ఉందని కాంగ్రెస్‌నేత వెల్లడించారు. గడచిన నాలుగురోజులుగా జార్ఖండ్‌లో ఈ వ్యవహారం తారస్థాయిలో నడుస్తోంది. అంతకుముందు జెఎంఎం కాంగ్రెస్ పార్టీలు రెండూ కూడా బిజెపిపై ధ్వజమెత్తాయి. జెఎంఎం కాంగ్రెస్‌ప్రభుత్వాన్ని కూలదోసేందుకు బిజెపి ముగ్గురు జెఎంఎం ఎమ్మెల్యేలను కొనుగోలుచేసేందుకు యత్నించిందని, వారిని 50 లక్షల రూపాయలు ఆఫర్‌చేస్తుండగా బెంగాల్‌లో పట్టుకున్నట్లు తెలిపాయి. అయితే బిజెపి ఈ ఆరోపణలను కొట్టివేసింది.




## ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో రష్యాకు వ్యతిరేకంగా తొలిసారి భారత్ ఓటు

**వాషింగ్టన్, ఆగస్టు 25:** ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి (యుఎన్ఎస్‌సి)లో రష్యాకు వ్యతిరేకంగా భారత్ తొలిసారి ఓటువేసింది. యుఎన్ఎస్‌సిలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీ ప్రసంగించడానికి అనుకూలంగా నిలిచింది. వాస్తవానికి ఉక్రెయిన్‌పై సైనిక చర్య మొదలైన తర్వాత ఈ అంశంపై భద్రతా మండలిలో జరిగే చర్చలు, ఓటింగ్‌ల్లో భారత్ తటస్థ వైఖరి అవలంబిస్తోంది. రష్యాకు వ్యతిరేకంగా భారత్ ఓటు వేయడం ఇదే తొలిసారి. అటు చైనా మాత్రం ఓటింగ్‌కు దూరంగా ఉంది. ఉక్రెయిన్‌పై రష్యా యుద్ధం మొదలుపెట్టి ఆరు నెలలు పూర్తయింది. ఇదే సమయంలో ఉక్రెయిన్ 31వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా యుద్ధ పరిస్థితులను సమీక్షించేందుకు ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి సమావేశమైంది. ఇందులో భాగంగా ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రసంగించడాన్ని వ్యతిరేకించిన రష్యా, ప్రొసీజరల్ ఓటింగ్‌ను కోరింది. దీంతో 15 సభ్యదేశాలు కలిగిన మండలిలో 13 దేశాలు జెలెన్‌స్కీ ప్రసంగానికి అనుకూలంగా ఓటు వేశాయి. కేవలం రష్యా మాత్రమే దీన్ని వ్యతిరేకించగా, చైనా ఈ ఓటింగ్‌కు దూరంగా ఉంది. దీంతో 13 సభ్యదేశాల మద్దతుతో జెలెన్‌స్కీ ప్రసంగించారు. ఉక్రెయిన్‌పై సైనికచర్య పేరుతో ఈ యేడాది ఫిబ్రవరి నుంచి రష్యా చేపట్టిన దాడుల్ని పాశ్చాత్య దేశాలు వ్యతిరేకిస్తున్నాయి. ఈ క్రమంలో రష్యాను కట్టడి చేసేందుకు అమెరికా, మిత్రపక్షాలు ఆంక్షలు విధించడం మొదలుపెట్టాయి. మరికొన్ని దేశాలు రష్యా తీరును విమర్శించాయి. కానీ భారత్ మాత్రం చర్చలు, సంప్రదింపుల ద్వారానే సమస్యను పరిష్కరించుకోవాలని ఇరు దేశాలకు సూచిస్తోంది. యుఎన్ఎస్‌సిలో గతంలో జరిగిన ఓటింగ్‌లకు దూరంగా ఉంటూ తటస్థవైఖరిని కొనసాగించింది. కానీ తాజాగా జెలెన్‌స్కీ ప్రసంగం విషయంలో జరిగిన ప్రొసీజరల్ ఓటింగ్‌లో మాత్రం తొలిసారి రష్యాకు వ్యతిరేకంగా ఓటు వేసింది.

# ప్రభుత్వాన్ని కూల్చేందుకు

## 40 మంది ఎమ్మెల్యేలకు బిజెపి గాలం



### ఒక్కొక్కరికి 20 కోట్లు ఇస్తామని ఆఫర్లు ఆప్ సమావేశంలో ఎమ్మెల్యేల ఆరోపణలు

**న్యూఢిల్లీ, ఆగస్టు 25:** ఆమ్ ఆద్మీపార్టీ (ఆప్) ప్రభుత్వాన్ని కూల్చేందుకు బిజెపి కుట్రలుచేస్తోందని, అసెంబ్లీలో తమ పార్టీనుంచి ఎన్నికైన 40 మంది ఎమ్మెల్యేలకు సొమ్ములు ఎరవేస్తోందని పార్టీ జాతీయ కార్యవర్గం మరోసారి ఆరోపించింది. అసెంబ్లీలో తమ పార్టీ ఎమ్మెల్యేలు 40 మందిని ఎంపికచేసుకుని పార్టీ ఫిరాయిస్తే రూ.20 కోట్లు చొప్పున ముట్టచెపుతామని ఆఫర్ ఇస్తోందని కేజ్రీవాల్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పార్టీనేతలుప్రజాప్రతినిదులు ఆరోపణలుచేసారు. ఢిల్లీముఖ్యమంత్రి అరవింద్‌కేజ్రీవాల్ నివాసంలో గురువారం ప్రత్యేక సమావేశం జరిగింది. మొత్తం 53 మంది ఎమ్మెల్యేలు హాజరయిన ఈ సమావేశంలో కేజ్రీవాల్‌కూడా పాల్గొన్నారు. ఏడుగురు ఎమ్మెల్యేలు పనులనిమిత్తం ఇతర ప్రాంతాలకువెళ్లినట్లు సమాచారం ఇచ్చారు. మరో మంత్రి సత్యేంద్రజైన్ ఇప్పటికే జైలులో ఉన్నారని ఆమ్ ఆద్మీపార్టీ ముఖ్య ప్రతినిధి సౌరభ్ భరద్వాజ్ చెప్పారు. ఓఖ్లా ఎమ్మెల్యే అమానతుల్లాఖాన్ ఈ సమావేశంలో ఫోన్‌ద్వారా పాల్గొన్నట్లు తెలిపారు. మహాత్మాగాంధీ స్మృతివనానికి ఎమ్మెల్యేలందరూ చేరుకుని బిజెపి ఆపరేషన్ లోటస్ విఫలం కావాలని ప్రార్థనలు నిర్వహించారు. సమావేశం తర్వాత ఆప్ తమ పార్టీకి సంబంధించిన 12 మంది ఎమ్మెల్యేల సమాచారం అందుబాటులోకి రాలేదని, అయితే వారంతా కేజ్రీవాల్‌తో జరిగే చర్చల్లో పాల్గొంటారని పార్టీనేతలు వెల్లడించారు. సిబిఐ, ఇడి సంస్థలు వెంటనే బిజెపిపై దర్యాప్తుజరిపి ఎమ్మెల్యేల కొనుగోలుకు రూ.800 కోట్లు ఆ పార్టీకి ఎక్కడినుంచి వచ్చాయో నిగ్గుతేల్చాలని భరద్వాజ్ డిమాండ్‌చేసారు. మా పార్టీకి చెందిన 12 మంది ఎమ్మెల్యేలను బిజెపి సన్నిహితులు సంప్రదింపులు జరిపి 20 కోట్లు ఆఫర్‌చేసారని, మరికొందరిని తీసుకువస్తే 25 కోట్లుచొప్పున ఇస్తామని ఆఫర్లు ఇచ్చినట్లు భరద్వాజ్ ఆరోపించారు. ఇపుడు బిజెపి ఏకంగా 40 మంది ఎమ్మెల్యేలకు రూ.20 కోట్లు చొప్పున ఎరవేస్తోందని ఆరోపించారు. అయితే బిజెపి మాత్రం ఈ ఆరోపణలను కొట్టివేస్తోంది. ఇదంతా ప్రజల్లో అపోహలు సృష్టించేందుకు ఆప్ ఆడుతున్న పబ్లిక్‌స్టంట్ అని వెల్లడించింది. బిజెపి ఎంపి మనోజ్‌తివారి మాట్లాడుతూ ప్రజలదృష్టిని మళ్లించేందుకు ఆప్ శ్రమిస్తోందని ఎద్దేవాచేసారు. ఢిల్లీ ఎక్సైజ్‌పాలసీపై ఇప్పటికయినా కేజ్రీవాల్‌మౌనం వీడాలని డిమాండ్‌చేసారు. ఆప్‌ప్రభుత్వంశుక్రవారం ఢిల్లీ అసెంబ్లీ అత్యవసర సమావేశం నిర్వహించి సిబిఐ, ఇడి సంస్థలను ఉపయోగించి మంత్రులు, ఎమ్మెల్యేలను బిజెపి టార్గెట్‌చేయడాన్ని వ్యతిరేకిస్తూ ఏకగ్రీవ తీర్మానంచేసింది. తమ పార్టీ నేతలు సంప్రదింపులు జరిపిన ఎమ్మెల్యేల పేర్లను విడుదలచేయాలని బిజెపి ఎంపి సవాల్‌చేసారు.

# పదవీకాలం ముగిసిందని ప్రధానిని పదవి నుండి సస్పెండ్ చేసిన థాయిలాండ్



**బ్యాంకాక్, ఆగస్టు25:** థాయిలాండ్‌రాజ్యాంగ న్యాయస్థానం కీలక ఆదేశాలు జారీ చేసింది. ప్రధానమంత్రి ప్రయూత్ చాన్ వో చాను పదవి బాధ్యతల నుంచి సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. అక్కడ మరికొద్ది రోజుల్లో సాధారణ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఈ పరిణామం చోటుచేసుకోవడం గమనార్హం. ప్రధాని ప్రయూత్ తన పదవీ కాలం ముగిసన తర్వాత కూడా కొనసాగుతున్నారంటూ ప్రతిపక్షాలు కోర్టులో పిటిషన్‌ను దాఖలు చేశాయి. దీనిపై విచారించిన న్యాయస్థానం వారితో ఏకీభవిస్తూ తాజాగా సస్పెన్షన్ ఉత్తర్వులు జారీ చేసింది. ప్రధాని తన పదవీ కాలాన్ని పూర్తిచేసుకున్నారా? లేదా? అనే అంశంపై పూర్తి స్పష్టత వచ్చే వరకు సస్పెన్షన్ అమల్లో ఉంటుందని కోర్టు వెల్లడించింది. ఈ వ్యవహారంపై 15 రోజుల్లోగా వివరణ ఇవ్వాలని ప్రధానిని ఆదేశించింది. అయితే ప్రస్తుతం ఆయన చేపడుతున్న రక్షణ శాఖ పదవి కొనసాగింపుపై గానీ, తాత్కాలిక ప్రధాని ఎవరు అనే విషయాన్ని మాత్రం నిర్ణయించలేదు. రాజ్యాంగం ప్రకారం ఉపప్రధానమంత్రి ప్రవిత్‌వాంగ్‌సువన్ ప్రధాని బాధ్యతలు చేపట్టే అవకాశం ఉంది. ప్రయూత్ నాయకత్వంలోని సైనిక కూటమి 2014 మేలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది.

అయితే పదవీకాలం పూర్తయినప్పటికీ ప్రధాని పదవిలో కొనసాగుతున్నారని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. ప్రయూత్ మద్దతుదారులు మాత్రం ఈ ఆరోపణలను కొట్టిపారేస్తున్నారు. సవరించిన రాజ్యాంగం ప్రకారం ప్రధానమంత్రి పదవీకాలం 8 సంవత్సరాలని, దీని ప్రకారం ఇది అమల్లోకి వచ్చిన 2017 ఏప్రిల్ 6 నుండి వర్తిస్తుందని పేర్కొంటున్నారు. మరోవైపు కొత్త రాజ్యాంగం ప్రకారం 2019 జూన్ 9న ప్రయుత్ బాధ్యతలు చేపట్టగా నాటి నుంచే పదవీకాలం మొదలవుతుందని కొందరు ఆయనకు మద్దతుగా నిలుస్తున్నారు.


## చనిపోయిన బాలిక మళ్లీ లేచింది

### ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి

### వైద్యుల నిర్లక్ష్యంపై బాలిక తల్లి కేసు నమోదు

**మెక్సికో, ఆగస్టు 25:** చికిత్సకోసం వచ్చిన మూడేళ్ల బాలిక చనిపోయిందని వైద్యులు ధృవీకరించడంతో ఆ బాలికకు అంత్యక్రియలు నిర్వహించే సమయంలో ఆమె ఉలిక్కిపడి లేచింది. మెక్సికోనగరంలో ఈనెల 17వ తేదీ ఈ సంఘటన జరిగింది. స్థానిక పత్రిక ఎల్ యూనివర్సల్‌లో ఈ వివరాలు అందరినీ ఆశ్చర్యపరిచాయి. బాలిక తల్లి కేమిల్లా రోగ్జానా మార్టినెజ్ మెండోజా స్థానిక ఆసుపత్రి వైద్యులు నిర్లక్ష్యంగా వవ్యహరించారని, అంతేకాకుండా ఆమె మృతిచెందిందని ధృవీకరించారని తెలిపింది.ఆ బాలికకు కడుపునొప్పి, వాంతులు రావడం, జ్వరంతో ఉండటంతో ఆమె సొంత పట్టణం విల్లా డిరోమాస్‌లో ఒక ఆసుపత్రికి తీసుకువెళ్లారు. బాలిక తల్లి మేరీ జానే మెన్‌డోజాకు అక్కడి వైద్యులు పెద్ద ఆసుపత్రికి తీసుకెళ్లమని చెప్పారు. అదేసమయంలో పారాసిటమాల్ మాత్రలు కూడా ఆమెకు సిఫారసుచేసారు. బాలిక పరిస్థితి మరింతగా దిగజారుతుండటంతోమరో వైద్యునిదగ్గరకు తతీసుకెళ్లామని, మరొరకం మందులు సిఫారసుచేసారని, తన కుమార్తెకు పండ్లు మంచినీరు ఎక్కువ ఇవ్వాలనిసూచించినట్లు తెలిపింది. అయినప్పటికీ ఎలాంటి మెరుగుదల కనిపించకపోవడంతో ఆసుపత్రి అత్యవసర వార్డుకు తీసుకువెళ్లారు. ఆక్సిజన్ పెట్టేందుకు జాప్యం చేసారని, పదినిమిషాల తర్వాత ఆమెకు ఇంట్రావీనస్ ఫ్లూయిడ్లు ఎక్కించారని, వైద్యులు తర్వాత తొలగించి మెండోజాను చనిపోయిన్లు ధృవీకరించారని తెలిపింది.మరుసటిరోజు ఆమెకు అంత్యక్రియలు నిర్వహించేందుకు సమాయత్తం అయ్యారు. మెండోజా తనపై ఒక గ్లాస్ ప్యానెల్ ఉన్నట్లు గుర్తించింది. బాలిక బామ్మ కేమిలా కళ్లను తిప్పుతుండటం చూసి వెంటనే ఆమె పల్స్‌ను పరీక్షించారు. అంబులెన్స్‌లో మళ్లీ ఆమెను ఆసుపత్రికి తరలించారు. వైద్యులు మళ్లీ ప్రయత్నించారు.

అయినా ఫలితం లేకపోవడంతో మెదడులో వాపుకారణంగా చనిపోయినట్లు ధృవీకరించారు. మెండోజా ఇపుడు వైద్యుల నిర్లక్ష్యంపై కేసునమోదుచేసింది. మళ్లీ ఇలాంటిచర్యలు పునరావృతం కాకుండా ఉండేందుకే వైద్యులపై కేసు దాఖలుచేసినట్లు ఆమె తెలిపింది. శాన్ లూయిస్ పోటోసి స్టేట్ అటార్నిజనరల్ ఈ సంఘటనపై విచారణకు ఆదేశించారు.



## అమెరికాకు భారత్ కీలక భాగస్వామి శ్వేతసౌధం ప్రతినిధి వెల్లడి

**న్యూఢిల్లీ, ఆగస్టు 25:** భారత్‌ను అమెరికా కీలక భాగస్వామిగా చూస్తామని శ్వేత సౌధం ప్రకటించింది. ఈ విషయాన్ని శ్వేతసౌధం ప్రెస్ సెక్రటరీ కరీన్ జీన్‌పియర్ వెల్లడించారు. ఆమె మాట్లాడుతూ మేం భారత్‌ను కీలక భాగస్వామిగా చూస్తాం. స్వేచ్ఛాయుత ఇండో పసిఫిక్‌ను ముందుకు తీసుకెళ్లడంపై ఉన్న మా నిబద్ధతతోనే ఈ వ్యూహాత్మక బంధం నిర్మితమైంది. అధ్యక్షుడు ఇదే విషయాన్ని చెప్పగా మీరు విన్నారు. ఇరు దేశాల బంధం రానున్న సంవత్సరాల్లోనూ కొనసాగుతుంది. ఇరు దేశాలు అంతర్జాతీయ చట్టాల అమలుకు, శాంతి, సుసంపన్నతకు, ప్రజల భద్రతకు కలిసి పనిచేస్తాయి. సవాళ్లను ఇరు దేశాలు సమష్టిగా ఎదుర్కొంటాయి' అని పేర్కొన్నారు. ఉక్రెయిన్‌పై రష్యా దాడి నేపథ్యంలో, భారత్, అమెరికాలు భిన్న వైఖరులను ఎంచుకోవడంపై అడిగిన ప్రశ్నకు స్పందనగా కరీన్ ఈ విషయాన్ని వెల్లడించారు. ఉక్రెయిన్‌కు తమ మద్దతు కొనసాగిస్తామని వెల్లడించారు. అక్కడి ప్రజలు స్వేచ్ఛకోసం పోరాడేందుకు అమెరికా 3 బిలియన్ డాలర్ల విలువైన భద్రతా సాయం మాత్రమే అందచేసింది. మేం ఉక్రెయిన్ ప్రజల వెంటే ఉన్నాం. మా మిత్రులు భాగస్వాముల్లోని ఐక్యతను చూడండి. నాటో మొత్తం ఒక్కటైంది. వారంతా బైడెన్ నాయకత్వంలో ఏకమయ్యారు. నాటో మరో రెండు దేశాలకు విస్తరించడం మీరు చూస్తూనే ఉన్నారు. ఇది పశ్చిమదేశాల్లో శక్తిని చూపిస్తుంది అని కరీన్ చెప్పారు.

## బిల్కిస్ బానోస్ కేసులో గుజరాత్ సర్కార్‌కు సుప్రీం కోర్టు నోటీసులు



**న్యూఢిల్లీ, ఆగస్టు 25:** బిల్కిస్ బానోస్ సామూహిక అత్యాచార ఘటనకు సంబంధించి పదకొండు మంది దోషులకు గుజరాత్ ప్రభుత్వం క్షమాభిక్ష ప్రసాదించి విడుదల చేయడంపై సుప్రీంకోర్టు జోక్యం చేసుకుంది. ఈ మేరకు దాఖలైన పిటిషన్‌ను విచారణకు స్వీకరించిన అత్యున్నత న్యాయస్థానం గురువారం గుజరాత్ ప్రభుత్వానికి నోటీసులు జారీచేసింది. గుజరాత్ అల్లర్ల సమయంలో బిల్కిస్ బానోస్‌పై పదకొండు మంది సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారని, ఆమె కుటుంబసభ్యులతో సహా పలువురిని హత్య చేశారనే ఆరోపణలు వచ్చాయి. ఈ మేరకు దర్యాప్తు అనంతరం నిందితులను దోషులుగా తేల్చిన ప్రతేన్యక న్యాయస్థానం మరణశిక్ష విధించింది. అయితే ఉన్నత, అత్యున్నత న్యాయస్థానాలు జోక్యం చేసుకుని, జీవిత ఖైదుగా మారాయి. దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఈ కేసులో దోషులు గోధ్రా సబ్ జైలు నుంచి ఆగస్టు 15న విడుదల అయ్యారు. గుజరాత్ ప్రభుత్వం తన రెమిషన్ విధానం కింద దోషుల విడుదలకు ఆదేశాలిచ్చింది. వీరి విడుదలపై దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన వ్యక్తమైంది. దోషుల్ని ఎలా విడుదల చేస్తారంటూ తీవ్ర స్థాయిలో నిరసనలు చేపట్టారు. విడుదల నిర్ణయాన్ని సవాల్ చేస్తూ సిపిఐ నేత సుభాషిణి అలీ, జర్నలిస్ట్ రేవతీ లాల్, సామాజిక కార్యకర్త రూపా రేఖా రాణి అత్యున్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. 2002లో గోధ్రా రైలు దహన కాండ అనంతరం గుజరాత్‌లో అల్లర్లు జరిగినప్పుడు ఈ అత్యాచార ఘటన చోటుచేసుకుంది. బిల్కిస్ బానో కుటుంబానికి చెందిన ఏడుగురిని నిందితులు హత్య చేశారు. ఈ సమయంలో ఐదు నెలల గర్భిణిగా ఉన్న బానోపై సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. ఈ కేసులో 11 మంది నిందితులకు ప్రత్యేక సిబిఐ కోర్టు 2008 జనవరి 21న జీవిత ఖైదు విధించింది. బాంబే హైకోర్టు కూడా దీన్ని సమర్థించింది. దోషులు 15యేళ్లు కారాగారంలో గడిపారు. అనంతరం తనను విడుదల చేయాలంటూ వారిలో ఒకడు సుప్రీంకోర్టును ఆశ్రయించాడు. అతడి విజ్ఞప్తిని పరిశీలించాలని సర్వోన్నత న్యాయస్థానం గుజరాత్ ప్రభుత్వాన్ని ఆదేశించింది.

## ప్రపంచ దేశాల్లో నిత్యం పెరుగుతున్న మహమ్మారి కేసులు

### 60.36 కోట్లకుపెరిగిన కరోనా బాధితులు

### 64.80 లక్షలకు చేరిన వైరస్ మృతులు

జెనీవా, ఆగస్టు 25: ప్రపంచదేశాల్లో కరోనా వ్యాప్తి రోజురోజుకూ పెరుగుతోంది. గత 24 గంటల్లో 4.78 లక్షలమందికి కరోనాసోకింది. ప్రతి పదిలక్షల జనాభాలో 77,446 మందికి కరోనాసోకి వారిలో 831.4 మంది చనిపోతున్నారు. ప్రపంచదేశాల్లో ఇప్పటివరకూ 60.36కోట్లమందికి కరోనాసోకి 64.80 లక్షలమంది చనిపోయారు. మరో 43,801 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 57.85 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.86 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 22.05 కోట్లమందికి కరోనాసోకి వారిలో 18.98 లక్షలమంది చనిపోయారు. మరో 9347 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 21.38 కోట్లకుపైగా ఉంటే మరో 48.10 లక్షలమంది ఇప్పటికి ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.36 కోట్లకు కరోనాకేసులుపెరిగాయి.



## కెసిఆర్ లాంటి సిఎం మాకూ ఉంటే బాగుండేది

### వ్యవసాయం,సాగునీటి పరిశీలనకు 25 రాష్ట్రాల నుంచి వచ్చిన రైతులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 26:** తెలంగాణ రాష్ట్రంలో దండుగన్న వ్యవసాయం సిఎం కెసిఆర్ దార్శనికతతో అనతికాలంలోనే పండుగైన నేపథ్యంలో.... వ్యవసాయం దాని అనుబంధ రంగాల్లో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి,రైతు సంక్షేమ పథకాలు తమకూ కావాలని ఇతర రాష్ట్రాల రైతులు కూడా డిమాండ్ చేస్తున్న పరిస్థితి రోజు రోజుకూ పెరుగుతున్నదని ముఖ్యమంత్రి కార్యాలయం ఓ ప్రకటనలో తెలిపింది.. 75 ఏండ్ల స్వతంత్ర్య భారత దేశ చరిత్రలో వ్యవసాయ రంగంలో విప్లవాత్మక కార్యాచరణను అమలు పరుస్తున్న తెలంగాణ రాష్ట్రం వైపు రైతు ప్రపంచం ఆశ్చర్యంతో చూస్తున్నది. రైతుబంధు ద్వారా పంట సాయం, రైతు కుటుంబాల్లో భరోసాను నింపే రైతు బీమాతో పాటు, 24 గంటలూ నాణ్యమైన ఉచిత విద్యుత్ అందించడం,సాగునీటి ప్రాజెక్టుల ద్వారా రెండు పంటలకు పుష్కలమైన నీరందించడంతో పాటు,అనేక అభివృద్ది సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్న రాష్ట్ర వ్యవసాయం పట్ల దేశ రైతాంగం ఆసక్తిని కనబరుస్తున్నది. ఈ నేపథ్యంలో తెలంగాణలో జరుగుతున్న వ్యవసాయాభివృద్ధి, సాగునీటి రంగ అభివృద్ధిని క్షేత్ర స్థాయిలో పరిశీలించాలని దేశ వ్యాప్తంగా 25 రాష్ట్రాల నుంచి బయలుదేరిన రైతు సంఘాల నాయకులు,ప్రతినిధులు హైదరాబాద్ చేరుకున్నారు. వారు క్షేత్ర స్థాయి పర్యటనకు బయల్దేరే ముందు మీడియాతో మాట్లాడారు.

రైతు సంఘాల నేతలు మాట్లాడుతూ తెలంగాణ సిఎం కెసిఆర్ రైతు బాంధవుడిగా అమలు చేస్తున్న కార్యక్రమాలను పరిశీలించడానికి మేం తెలంగాణకు వచ్చామని తెలిపారు. ఈ పరిశీలన ద్వారా మా రాష్ట్రాల్లో కూడా తెలంగాణ అమలు చేస్తున్న రైతు సంక్షేమ వ్యవసాయ అభివృద్ధి విధానాల అమలుకు తమ ప్రభుత్వాలను డిమాండ్ చేస్తామని అన్నారు.

# భారతీయ మాతృ భాషలను కాపాడుకుందాం

### ● గవర్నర్ తమిళిసై సౌందరరాజన్

**హైదరాబాద్ (నాంపల్లి), ఆగస్టు 26, ప్రభాతవార్త :** తెలుగుభాష చాలా సుందరమైన, మధురమైన, ఉత్తమమైనదని, అందుకే తెలుగు మాట్లాడేందుకు ఎంతగానో ప్రయత్ని స్తున్నానని, మున్ముందు మరింత బాగా మాట్లాడు తానని, ఎందుకంటే నేను తెలుగు సోదరిని, తమిళనాడు బిడ్డనని, మనందరమూ కలిసి మన భారతీయ మాతృ భాషలను ప్రోత్సహిస్తూ కాపాడుకుందామని తెలంగాణ రాష్ట్ర గవర్నరు, పుదుచ్చేరి రాష్ట్ర లెఫ్టినెంట్ గవర్నరు, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఛాన్స్‌లర్ డా. తమిళిసై సౌందరరాజన్ పిలుపునిచ్చారు. మాతృభాష పిల్లలకు తల్లివంటిదని, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఆయన పేరిట అవార్డు తెలుగురాష్ట్రేతర ప్రాంతాల్లో తెలుగుభాష, సంస్కృతిని ప్రోత్సహిస్తున్న వారికి ప్రదానం చేయడం సంతోషమన్నారు. పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం దేశంలోనే భాషా ప్రాతిపదిక ఏర్పాటు చేసిన విశ్వవిద్యాలయాల్లో ప్రముఖమైనదని, విదేశాల్లో ఉన్న వేలాదిమంది పిల్లలకు తెలుగును నేర్పించేందుకు ఎంతో కృషిచేస్తోందని... తమిళనాడులోని చెన్నైలో తెలుగు మాట్లాడేవారు ఎక్కువని, జనాదరణ పొందిన గాయకులు, రచయితలు, సినీ నటీ నటులు, నిర్మాతలు, దర్శకులు, కళాకారులు ఉన్నారని, తమిళనాడులో తెలుగుభాష, సంస్కృతిని పోషించేందుకు ఎంతగానో కృషిచేస్తున్న సి.ఎం.కె.రెడ్డికి మండలి వెంకట కృష్ణారావు సంస్కృతి పురస్కారం ప్రదానం చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. నాంపల్లి పబ్లిక్ గార్డెన్స్ వద్దనున్న పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, మండలి వెంకట కృష్ణారావు అంతర్జాతీయ తెలుగు కేంద్రం, హైదరాబాద్ ఆధ్వర్యంలో విశ్వవిద్యాలయంలోని డా. నందమూరి తారక రామారావు కళామందిరంలో శుక్రవారం ఉదయం తెలుగు విశ్వవిద్యాలయ ప్రతిష్ఠాత్మక మండలి వెంకట కృష్ణారావు సంస్కృతి పురస్కార ప్రదానోత్సవ కార్యక్రమం వైభవోపేతంగా జరిగింది. విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు ఆచార్య తంగెడ కిషన్‌రావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న డా. తమిళిసై సౌందరరాజన్ ఆత్మీయ అతిథులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ పూర్వ ఉపసభాపతి డా. మండలి బుద్ధప్రసాద్, విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య భట్టురమేష్, డైరెక్టర్ ఆచార్య వై.రెడ్డిశ్యామల తదితరులతో కలిసి తమిళనాడులో తెలుగుభాష, సంస్కృతిని పోషించేందుకు ఎంతగానో కృషిచేస్తున్న అఖిల భారత తెలుగు సమాఖ్య, చెన్నై అధ్యక్షుడు ప్రొఫెసర్ సి.ఎం.కె.రెడ్డికి మండలి వెంకట కృష్ణారావు సంస్కృతి పురస్కారం ప్రదానం చేసి ప్రసంగించారు. మండలి వెంకట కృష్ణారావు తెలుగుభాషా ప్రేమికుడు, గాంధేయవాది, 1977లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఏర్పడిన పెనుతుఫాన్ సమయంలో ఆయన చేసిన ప్రజాసేవలు మరువలేనివని కొనియాడుతూ పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఆయన పేరిట అవార్డు ప్రదానం చేయడం సంతోషకరమన్నారు. ముందుగా రిజిస్ట్రార్ భట్టురమేష్ అతిథులకు స్వాగతం పలుకగా, ఉపాధ్యక్షుడు కిషన్‌రావు అధ్యక్షోప న్యాసంలో గవర్నరు డా. తమిళిసై సౌందరరాజన్ తమిళ సంస్కృతితోపాటు తెలుగుభాషా సంస్కృతులపై మక్కువ పెంచుకొని తెలుగుభాషలో మాట్లా డడం చాలా ఆనందంగా ఉందన్నారు.

అనంతరం పురస్కార స్వీకర్త డా. సి.ఎం.కె.రెడ్డి తన స్పందనలో మాతృభాషను కాపాడుకోలేకపోతే ఆ జాతి మనుగడకే ముప్పు వాటిల్లుతుందని, భాషా పరిరక్షకులుగా మన సంస్కృతి, భాష, సంప్రదాయాలను రక్షించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని, తెలుగు భాషకు విశేష ప్రాధాన్యతనిచ్చిన మండలి వెంకట కృష్ణారావు పేరిట ఏర్పాటు చేసిన సంస్కృతి పురస్కారం స్వీకరించడం ఎన్నటికీ మరువలేనిదని, పురస్కారాన్ని అందించిన పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, మండలి బుద్ధ ప్రసాద్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. ఆచార్య వై.రెడ్డిశ్యామల తెలుగు కేంద్రం నిర్వహిస్తున్న కార్యకలాపాలపై నివేదిక సమర్పించగా, డా. విజయ్‌పాల్ వందన సమర్పణతో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.



సంస్కృతి పురస్కారంతో డా. సి.ఎం.కె.రెడ్డిని సత్కరిస్తున్న గవర్నరు తమిళిసై సౌందరరాజన్, కిషన్‌రావు, రమేష్, బుద్ధప్రసాద్ తదితరులు

## దక్షిణాదిలో పార్లమెంటు సీట్లు తగ్గే అవకాశం

### మంత్రి కెటిఆర్ ట్వీట్

**హైదరాబాద్, ఆగస్టు 26, ప్రభాతవార్త:** జనాభా నియంత్రణతో సహా అనేక అంశాలలో దక్షిణాది రాష్ట్రాలుమెరుగైన పనితీరును కనబరుస్తున్నాయని మంత్రి కెటిఆర్ ట్వీట్ చేశారు. తనకున్నర సమాచారం మేరకు డీలిమిటేషన్ ప్రక్రియలో భాగంగా దక్షిణాది రాష్ట్రాల్లో పార్లమెంటు సీట్ల సంఖ్యను తగ్గించే అవకాశం ఉందన్నారు. ఒకవేళ అదేకనుక జరిగితే న్యాయాన్ని అపహాస్యం చేసినట్లు అవుతుందన్నారు. దక్షిణాదిలో 1951లో 26.2 శాతం జనాభా ఉంటే 2022 నాటికి 19.8 శాతానికి చేరిందన్నారు. 2026 డీలిమిటేషన్ ప్రక్రియ భారత ప్రజాస్వామ్యానికి అతిపెద్ద ముప్పు అని నాయిని అనురాగ్ రెడ్డి అనే ఔత్సాహిక పారిశ్రామికవేత్త తన ట్వీట్‌లో పేర్కొన్నారు. దక్షిణాది రాష్ట్రాలు తమ ఉనికిని కోల్పోతాయన్నారు.

## ఆపదలో ఉన్న మహిళలను ఆదుకుంటాం

### స్త్రీ పేరుతో టోల్‌ఫ్రీ నంబర్‌ను విడుదల చేసిన సునీతరావు

**హైదరాబాద్, ఆగస్టు 26, ప్రభాతవార్త:** ఆపదలో ఉన్న మహిళలను ఆదుకు నేందుకు స్త్రీ పేరుతో టోల్‌ఫ్రీ నెంబర్‌ను ఏర్పాటు చేసినట్లు కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు సునీత రావు అన్నారు. శుక్రవారం గాంధీభవన్‌లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. నగర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు వరలక్ష్మి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో 1800 203 0589 టోల్ ఫ్రీ నెంబర్‌ను విడుదల చేసినట్లు తెలిపారు. రాష్ట్రంలో మహిళలు కాల్ చేస్తే వారికి అత్యవసర సేవలు అందిస్తామని, న్యాయ సలహాలు, వైద్య సలహాలు ప్రదానంగా అందిస్తామని ప్రకటించారు. ఆపదలతో ఉన్న మహిళలు ఈ నెంబరును వినియోగించుకోవాలన్నారు.

## పవర్ గ్రిడ్ ఆధ్వర్యంలో 25వ ఇంటర్ టేబుల్‌టెన్నిస్ టోర్నమెంట్

### ప్రారంభించిన దక్షిణ ప్రాంత ఇడి శ్రీవాత్సవ

**హైదరాబాద్, అగస్టు 26, ప్రభాతవార్త:** కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖకు చెందిన పవర్ స్పోర్ట్స్ కంట్రోల్ బోర్డు, పవర్ గ్రిడ్ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు 25వ ఇంటర్ సెంట్రల్ పవర్ సెక్టార్ అండ్ టేకింగ్ (సిపిఎస్‌యు) టేబుల్ టెన్నిస్ టోర్నమెంట్ పోటీలు జరగనున్నాయి. హైదరాబాద్‌లోని లాల్‌బహదూర్ శాస్త్రి ఇండోర్ స్టేడియంలో జరుగుతున్న ఈ టోర్నమెంట్ పోటీలను తొలి రోజు శుక్రవారం నాడు పవర్ గ్రిడ్ దక్షిణ రీజియన్ ఎగ్జిక్యూటివ్ ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ రాజేష్ శ్రీవాస్తవ ప్రారంభించారు. ఈ ప్రారంభ కార్యక్రమంలో తెలంగాణ నుండి టిటి క్రీడాకారిణి నిచత్ బాను, తెలంగాణ టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ కెకె మహేశ్వరి, వైస్ ప్రెసిడెంట్ లక్ష్మీకాంత్ తోపాటు, పవర్ గ్రిడ్ అధికారులు పాల్గొన్నారు.

## ఎసిబికి చిక్కిన కొండాపూర్ ఎలక్ట్రికల్ లైన్‌మన్

**హైదరాబాద్ (గచ్చిబౌలి), ఆగస్టు 26, ప్రభాతవార్త:** కొండాపూర్ విద్యుత్ సబ్‌స్టేషన్‌లో పనిచేస్తున్న లైన్‌మన్ లంచం తీసుకుంటూ రెడ్‌హ్యాండెడ్‌గా ఎసిబి అధికారులకు చిక్కాడు. సొంత డిపార్టుమెంటులో ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ వద్దే డబ్బులు డిమాండ్ చేసిన లైన్‌మన్‌ను ఏసిబి అధికారులు వలపన్ని పట్టుకున్నారు.



కొండాపూర్ విద్యుత్ సబ్ స్టేషన్‌లో ఎస్.శ్రీనివాసరావు లైన్‌మన్‌గా పనిచేస్తున్నాడు. ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ శివకుమార్‌రెడ్డి కొండాపూర్ శ్రీరాంనగర్‌కాలనీ పరిధిలోని ప్లాట్ నెంబరు 405లో ఫ్యానల్ బోర్డు షిఫ్టింగ్ కోసం దరఖాస్తు చేసుకున్నాడు. ఫ్యానల్ బోర్డు మార్పుతోపాటు కొత్త ఎలక్ట్రికల్ మీటర్ కోసం లైన్‌మన్ శ్రీనివాస్‌ను అధికారులు పురమాయించారు. కాగా ఈ పనుల కోసం శ్రీనివాస్ రూ. 20వేలు లంచం డిమాండ్ చేయగా అడ్వాన్సుగా 5వేలు ఇచ్చి శివకుమార్‌రెడ్డి పనులు చేపట్టాలని లైన్‌మన్‌ను కోరగా మిగిలిన డబ్బులు సైతం ఇవ్వాలని డిమాండ్ చేశాడు. ఎంతకు లైన్‌మన్ వినకపోవడంతో శివకుమార్‌రెడ్డి ఎసిబి అధికారులను ఆశ్రయించాడు. శివకుమార్‌రెడ్డి నుంచి మిగిలిన 15వేల రూపా యలను శ్రీరాంనగర్ కాలనీలో ఉన్న సైటు వద్ద తీసుకుంటుండగా లైన్‌మన్ శ్రీనివాస్‌ను ఎసిబి అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఆ డబ్బులను సీజ్ చేసిన ఎసిబి అధికారులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# మళ్లీ రాష్ట్రంలో కెసిఆరే ముఖ్యమంత్రి

### ● గిరిజన సదస్సులో విద్యా శాఖ మంత్రి సబితారెడ్డి

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 26, ప్రభాతవార్త :** రాష్ట్రంలో మరోకసారి కేసీఆర్‌ను ముఖ్యమంత్రిగా చేయడానికి ప్రతి ఒక్కరు అంకుటిత దీక్షతో పనిచేయాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి పిలుపు నిచ్చారు. మహేశ్వరం నియోజకవర్గ కేంద్రంలో బాబయ్య ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన బంజార గిరిజన సదస్సులో ఆమె మాట్లాడుతూ.... రానున్న ఎన్నికల్లో టీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించి టీఆర్ఎస్ ప్రభుత్వాన్ని మళ్లి అధికారంలోకి తీసుకురావాలని ఆమె పదేపదేగా గిరిజన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మారుమూల ప్రాంతాలు, కొండల్లో నివాసం ఉంటున్న గిరిజన తండాలను తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ గిరిజనుల అభివృద్దిని దృష్టిలో ఉంచుకుని సత్వారమే ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సత్వారమే గిరిజన తండాలను గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేయడం ఎంతో అభినందనీయమన్నారు. దేశంలో ఎక్కడలేని సంక్షేమ,అభివృద్ది ఫలాలను రాష్ట్రంలో కేసీఆర్ ముఖ్యమంత్రిగా హరిజన, గిరిజన, బడుగు,బలహీన వర్గాల సంక్షేమం కోసం కోట్లాది రూపాయాలు ఖర్చు చేసు_్నారన్నారు. గిరిజనులకు మాతాండ... మాపాలన.... మాతెలంగాణ రాష్ట్రం అనే నినాదంతో టిఆర్ఎస్ జెండా కింద ప్రత్యార్థి పార్టీలైన బీజేపీకి తగిన గుణపాఠం చెప్పే సమయం అసన్నమైందని పేర్కొన్నారు. తెలంగాణ వచ్చి తర్వాత అన్ని రంగాల్లో అభివృద్ది పథంలో దూసుకుపోతుందన్నారు. తెలంగాణ రాకముందు ఎక్కడి గొంగడి అక్కడే అన్నట్లు ఉండేదని చెప్పారు. బీజేపీ నాయకులు ప్రజల మధ్యన విద్వేషాలు,మతాకల్లోలు సృష్టించడానికి ప్రయత్నిస్తున్నారని, వీరికి టీఆర్ఎస్ శ్రేణులు తగిన గుణపాఠం నేర్పాలని ఆమె పిలుపునిచ్చారు. నియోజకవర్గంలో ఉన్నటువంటి గిరిజనుల సమస్యలపై నూతనంగా ఏర్పాటు చేసిన కార్యవర్గం సభ్యులు 40మందితో కుడుకుని చర్చించడం జరుగుతుందని, అనంతరం ప్రధాన సమస్యలపై దృష్టి సారిస్తామని గిరిజనులకు తక్షణం అందాల్సి న ఆయా శాఖల ద్వారా నిధులు పంపిణీ చేసే విధంగా చర్యలు చేపడుతామని హామి ఇచ్చారు. జిల్లా పరిషత్ చైర్మెన్ తీగల అనితాహరినాథ్‌రెడ్డి మాట్లాడుతూ.... బంజార గిరిజనులంటే తనకెంతో ఇష్టమని గిరిజన మహిళలు ధరించే వస్త్రాదరణ వారి సంస్కృతులు, ఆచారాలు ఎంతో ఇష్టమని, గిరిజనుల అభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల తారక రామావు ఎంతో సహసంతో నూతనంగా తండాలను గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి సబితారెడ్డి

# దేశానికి స్వాతంత్ర్యం తేవడంలో కాంగ్రెస్‌ది కీలకపాత్ర

### నెహ్రూ, ఇందిరాగాంధీ చరిత్రలను తిరగరాసే కుట్రలు

**హైదరాబాద్, ఆగస్టు 26,ప్రభాతవార్త:** భారతదేశానికి స్వాతంత్ర్యం తీసుకురావడానికి కాంగ్రెస్ పార్టీ కీలకపాత్ర పోషించిందని, దేశానికి దశదిశ చూపించిన నెహ్రూ, ఇందిరాగాంధీల చరిత్రను తిరగరాసే కుట్రలు జరుగుతున్నాయన్నారు. నెహ్రూ దూరదృష్టి వల్లనే భారతదేశం ఇప్పుడు అన్ని రంగాల్లో దూసుకుపోతుందని లౌకిల భావాలతో ఏర్పడ్డ భారతదేశంలో ఇప్పుడు కులాలు, మతాల పేరుతో రాజకీయాలు చేస్తూ మత ఘర్షణలు సృష్టిస్తూ ఓట్లు దండుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయని పలువురు కాంగ్రెస్ నేతలు అన్నారు. ఈమేరకు శుక్రవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో యూత్ కాంగ్రెస్, కిసాన్ కాంగ్రెస్ సంయుక్తగా 75వ భారత స్వాతంత్ర్య దినోత్సవం దేశాభివృద్ధికి సోపానాలు అనేఅంశంపై రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. యూత్ కిసాన్, కాంగ్రెస్ అధ్యక్షులు శివసేనరెడ్డి, అన్వేష్‌రెడ్డిల అధ్యక్షతన జరిగిన ఈసమావేశానికి ముఖ్యఅతిథులుగా జాతీయ కిసాన్‌సెల్ ఉపాధ్యక్షులు కోదండరెడ్డి, ములుగు ఎమ్మెల్యే సీతక్క, టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్,మల్లు రవి తదితరులు హాజరై ప్రసంగించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు పేదలకు భూములు పంచి భూసంస్కణలు అమల్లోకి తెచ్చిందన్నారు. గణనీయమైన పారిశ్రామిక అభివృద్ధి. ప్రభుత్వ రంగంలో మౌలిక సదుపాయాలను కలుగజేసే అనేక సంస్థలను స్థాపించిదన్నారు. అలాగే పబ్లిక్ రంగ సంస్థల ద్వారా ఉద్యోగకల్పన కూడా చేసిందన్నారు. అయితే కష్టపడి సాధించుకన్న స్వాతంత్ర్యం ఏమేరకు పేదలకు ఉపయోగపడిందనే ప్రశ్న నేడు ఎక్కువగా వినిపిస్తుందన్నారు. ప్రజాస్వామ్య వేదికలు తగ్గిపోయి ప్రజా స్వామ్య గొంతుకలు మూగబోతున్నాయన్నారు. 2015లో మోదీ నాయ కత్వంలో దేశంలో తిరుగమన మార్పులు వస్తున్నాయని ప్రభుత్వం అప్పుల పాలవుతుందన్నారు. ప్రభుత్వ సంస్థలను, భూములను, ఆస్తులను అమ్ముతుం దన్నారు. చీకటి నిర్ణయాలు పెరిగిన రాజ్యాంగ సంస్థలు నిర్వీర్యం అవుతున్నాయన్నాయని పేర్కొన్నారు.



# పవర్ గ్రిడ్‌కు రూ.3,801 కోట్ల నికర లాభం

**హైదరాబాద్, ఆగస్టు 26, ప్రభాతవార్త:** ప్రభుత్వ యాజమాన్య సంస్థ పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (పిజిసిఐఎల్) తొలి త్రైమాసికంగా ఏకీకృత నికర లాభం 36 శాతం తగ్గి 3,801.19 కోట్ల రూపాయలకు చేరుకుంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలోని తొలి త్రైమాసికంలో కంపెనీ మొత్తం ఆదాయం 10,391.61 కోట్ల రూపాయల నుండి 11,168.54 కోట్ల రూపాయలకు పెరిగినట్లు పవర్ గ్రిడ్ కార్పొరేషన్ అధికారవర్గాలు తాజాగా వెల్లడించాయి. మొదటి త్రైమాసికంలో పన్నుల తర్వాత లాభం 5,998 కోట్ల రూపాయల ఆస్తులపై ఆదాయం కారణంగా 3,014 కోట్ల రూపాయల మేర అసాధరణమైన అంశంగా చేర్చబడినట్లు అధికారవర్గాలు తెలిపాయి. జూన్ నెల చివరి నాటికి పవర్ గ్రిడ్ కార్పొరేషన్‌కు స్థూల స్థిర ఆస్తులు ఏకీకృత ప్రాతిపదికన 2,64,838 కోట్ల రూపాయలగా ఉన్నాయి. పవర్ గ్రిడ్, దాని అనుబంధ సంస్థల మొత్తం ట్రాన్స్‌మిషన్ ఆస్తులు త్రైమాసికం ముగింపులో 1,72,662 కిలోమీటర్ల మేర ట్రాన్స్‌మిషన్ లైన్లు, 267 సబ్ స్టేషన్లు,4,85,777 ఎంవిఎ ట్రాన్స్‌ఫర్మేన్ కెపాసిటీగా ఉన్నాయి. అదేవిధంగా అత్యాధునిక నిర్వహణ పద్దతులు, ఆటోమేషన్, డిజిటలైజేషన్‌ని ఉపయోగించడంతో, పవర్ గ్రిడ్ 99.79 శాతం సగటు ప్రసార వ్యవస్థ లభ్యతను నిర్వహించినట్లు పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా అధికారవర్గాలు పేర్కొన్నాయి.

## చివరి దశలో గుత్తి-ధర్మవరం డబ్లింగ్ పనులు

### ద మ రైల్వే జిఎం అరుణ్‌కుమార్‌జైన్

**హైదరాబాద్, ఆగస్టు 26, ప్రభాతవార్త :** గుత్తి - ధర్మవరం డబ్లింగ్ ప్రాజెక్టు పనులు చివరి దశకు చేరుకున్నాయని దమ రైల్వే జిఎం ఇంఛార్జ్ అరుణ్ కుమార్ జైన్ తెలిపారు. ఈ ప్రాజెక్టు పనులు యుద్ధ ప్రాతిపదికన జరుగుతున్నాయన్నారు. శుక్రవారం నాడు ఈ మేరకు సికింద్రాబాద్‌లోని రైల్వే ఆఫీసర్స్ క్లబ్‌లో 74వ జోనల్ రైల్వే వినియోగదారుల సలహా కమిటీ సమావేశం అరుణ్ కుమార్ జైన్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఖమ్మం ఎంపి నామా నాగేశ్వర రావు , పలువురు నామినేట్ సభ్యులు, ఆరు డివిజన్ల డివిజినల్ రైల్వే యూసర్స్ కన్సులేటివ్ కమిటీ సభ్యులు ప్రభుత్వ రంగ సంస్థలు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అరుణ్ కుమార్ జైన్ మాట్లాడుతూ దమ రైల్వే ఐదు పెర్ఫార్మెన్స్ ఎఫిసియేన్సీ షీల్డులను (2021 - 22 ) ఏడాదికి గాను సాధించి భారతీయ రైల్వేలో అత్యధిక అవార్డులు పొందిన జోన్‌గా గుర్తింపు పొందిందన్నారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ పునరాభివృద్ధి కోసం టెండర్లను విడుదల చేసినట్లు ఆయన వివరించారు. ఈ సందర్భంగా అరుణ్ కుమార్ జైన్ మాట్లాడుతూ దక్షిణ మధ్య రైల్వేలో నిర్భయ్ ఫండ్ కింద మొదటి దశలో 76 రైల్వే స్టేషన్లలో నిఘా కెమెరాలను ఏర్పాటు చేయడంతో జోన్ పరిధిలోని అన్ని ప్రధాన రైల్వే స్టేషన్లు నిఘా వ్యవస్థలో ఉన్నట్లు అరుణ్ కుమార్ జైన్ తెలిపారు. జోన్ ప్రయాణికులు సరుకు రవాణా రంగాలలో అనేక పరివర్తన కార్యక్రమాలను చేపడుతుందన్నారు. దీని ఫలితంగా జోన్ ఏప్రిల్ - జూలై 2022 కాలంలో రికార్డు స్థాయిలో సరుకు రవాణా లోడింగ్ నిర్వహించి రూ. 4048 కోట్ల సరుకు రవాణా ఆదాయాన్ని ఆర్జించిందని అన్నారు. ప్రయాణికుల రంగంలో జోన్‌లో 78 మిలియన్ మంది ప్రయాణికుల రాకపోకలతో జోన్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలోని మొదటి నాలుగు నెలల్లో రూ.1617 కోట్లను సాధిం చిందన్నారు. జోన్ మౌళిక సదుపాయాల కల్పనపై దృష్టి సారిం చిందన్నారు. ఇందులో భాగంగా అక్కన్నపేట - మెదక్ నూతన రైల్ ప్రా జెక్టు, భద్రాచలం - సత్తుపల్లి నూతన రైల్వే లైన్ ప్రాజెక్టు, సికింద్రాబాద్- మహబూబ్‌నగర్ డబుల్‌లైన్ ప్రాజెక్టులను విజయవంతంగా పూర్తి చేసిందన్నారు.



## నేటి నుంచి 29వ తేదీ వరకు వర్షాలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 26:** రాష్ట్రంలో శనివారం నుంచి ఈ నెల 29 వరకు వర్షాలు పడే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ శాఖ స్పష్టం చేసింది. వాయువ్య బంగాళాఖాతంలో ఏర్పడిన ఆవర్తనం దక్షిణ జార్కండ్ పరిసర ప్రాంతాల్లో సముద్ర మట్టానికి 4.5 కిలోమీటర్ల ఎత్తున విస్తరించి ఉన్నట్లు తెలిపింది. దీంతో పాటు దక్షిణ తమిళనాడు పరిసర ప్రాంతాల్లో సగటు సముద్ర మట్టానికి 5.8 కిలోమీటర్ల వరకు మరో ఆవర్తనం కొనసాగుతున్నట్లు వాతావరణ శాఖ అధికారులు పేర్కొన్నారు. దీని ప్రభావంతో ఆగస్టు 29 వరకు విస్తారంగా వర్షాలు పడే చాన్స్ ఉందని వాతావరణ శాఖ చెప్పింది.

## నిషేధిత పురుగుమందుల అమ్మకం

**హైదరాబాద్, ఆగస్టు 26, ప్రభాతవార్త:** రాష్ట్రంలో నిషేధిత పురుగు మందుల అమ్మకం ఇబ్బడిముబ్బడిగా సాగుతోంది. ప్రధానంగా గ్లైకో సెట్ అనే గడ్డి మందును వివిధ పురుగు మందుల దుకాణాల్లో విక్రయిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే వరంగల్ జిల్లాలోని నల్లబెల్లి మండల కేంద్రంలో సీడ్స్, ఫర్టిలైజర్స్ షాపుల్లో వ్యవసాయ, పోలీసు శాఖలు సంయుక్తంగా అకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో కేంద్ర ప్రభుత్వం నిషేధించిన పురుగు మందులను అమ్ముతున్నట్లు గుర్తించారు. దీంతో ఈ పురుగు మందుల షాపు యజమానులపై కేసులు నమోదు చేశారు. ప్రభుత్వం నిషేధించిన పురుగు మందులు, నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ఉద్యాన కళాశాలల్లో అదనంగా 120 కొత్త సీట్లు


**హైదరాబాద్, ఆగస్టు 26, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఉద్యాన కోర్సులకు వస్తున్న డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని వీటిని మరింత విస్తృత పరచేందుకు తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం నిర్ణయించింది. ఇందుకు అనుగుణంగా విశ్వవిద్యాలయం, దాని అనుబంధ కళాశాలల్లో సీట్లను పెంచింది. ఈ నేపథ్యంలో ఆయా కళాశాలల్లో ప్రస్తుతం ఉన్న సీట్లకు అదనంగా కొత్తగా మరో 120 సీట్లను పెంచింది. ఉద్యాన విశ్వవిద్యాలయం, దాని అనుబంధ కళాశాల్లో ఉద్యాన కోర్సులకు సంబంధించి ఇప్పటి వరకూ 80 సీట్లు మాత్రమే ఉన్నాయి. వీటికి అదనంగా ప్రస్తుతం మరో 120 సీట్లను సృష్టించడంతో ఉద్యాన డిప్లొమో కోర్సులకు కొరత తీరనుందని యూనివర్సిటీ అధికారులు వెల్లడించారు.

## ఆర్టీసి కార్మికుల సమస్యలు తక్షణం పరిష్కరించాలి

### సిఎంకు టిఎస్‌ఆర్టీసి జెఎసి నేతల వినతిపత్రం

**హైదరాబాద్, ఆగస్టు 26, ప్రభాతవార్త:** ఆర్టీసి కార్మికుల సమస్యల పరిష్కారానికి సానుకూల నిర్ణయాలు తీసుకుని సంస్థను పరిరక్షించాలని సీఎం కేసీఆర్‌కు టీఎస్ ఆర్టీసి జేఎసి నేతలు విజ్ఞప్తి చేశారు. ఈమేరకు శుక్రవారం సీఎంకు వినతిపత్రం ఇచ్చినట్లు జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ కె.రాజిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా రాజిరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ సమయంలో సీఎం తెలంగాణ వస్తే అక్రమ రవాణా ఆపి ఆర్టీసీని లాభాల బాటలోకి తెస్తానని, ఆర్టీసీని విస్తరించడం జరుగుతుందని చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. అలాగే, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా ఆర్టీసీ కార్మికులకు జీతాలు ఇస్తామనీ హామీ ఇచ్చారని పేర్కొన్నారు. సకల జనుల సమ్మెలో తెలంగాణ నహీ దియేతో బస్ కా పయ్యా నహీ చలేగా నినాదంతో ఉద్రూతలూగిస్తూ ఆర్టీసి కార్మికులు తెలంగాణ ఉద్యమాన్ని ముందుండి నడిపించారని గుర్తు చేశారు.

# కుదుటపడుతున్న పాతబస్తీ..శుక్రవారం ప్రార్థనలు ప్రశాంతం



**హైదరాబాద్, ఆగస్టు 26, ప్రభాతవార్త:** మహమ్మద్ ప్రవక్తపై గోషామహల్ ఎంఎల్ఏ రాజాసింగ్ చేసిన అనుచిత వ్యాఖ్యల దరిమిలా పాతబస్తీలో నెలకొన్న ఉద్రిక్త పరి స్థితులు క్రమేపి కుదుట పడుతున్నాయి. గడచిన నాలుగు రోజులుగా వరుసగా చోటుచేసుకున్న పరిణామాల నేపథ్యంలో శుక్రవారం నాటి సామూహిక ప్రార్థనలు ఎలా జరుగుతాయోనని పోలీసులు ఆందోళన చెందినా అనూహ్యంగా గురువారం రాజాసింగ్‌పై పిడి నమోదు చేసి జైలుకు తరలించడంతో పాతబస్తీలో ఉద్రిక్త వాతావరణం చల్లబడింది. రాజాసింగ్‌ను జైలుకు తరలించిన తరువాత పాతబస్తీలో మజ్లిస్ పార్టీ కార్యకర్తలు సంబరాలు చేసుకోవడం గమనార్హం. ఇదే సమయంలో ఆ పార్టీ ఎంపి అసదుద్దీన్ ఓవైసి మాట్లాడుతూ శుక్రవారం నాడు ముస్లింలంతా ఎక్కడి వారు అక్కడి మసీదుల్లోనే ప్రార్థనలను ప్రశాంతంగా చేసుకోవాలని కోరడం పోలీసులకు మరింత ఊరటనిచ్చింది. ఈ క్రమంలో శుక్రవారం మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు పాతబస్తీలోని మక్కా మసీదు సహా అన్నిచోట్ల జరిగిన ప్రార్థనలు ప్రశాంతంగా ముగి యడంతో పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు.

హైదరాబాద్‌లో మునవర్ ఫారుఖీ నిర్వహించిన కామెడీ షోను అడ్డుకునేందుకు యత్నించి హౌస్ అరెస్టయి, మహమ్మద్ ప్రవక్తపై వివాదాస్పద వ్యాఖ్యలు చేసి ఒక వ ర్గం ప్రజల మనోభావాలను గాయపరిచిన గోషామహల్ ఎంఎల్ఏ రాజాసింగ్‌ను జైలుకు పంపాలన్న సర్కారు నిర్ణయం చివరకు ఫలించడంతో దీని దరిమిలా పాతబస్తీ సహా నగరంలోని పలుచోట్ల నెలకొన్న ఉద్రిక్తతలు తగ్గుముఖం పడుతున్నాయి. గత సోమవారం రాత్రి రాజాసింగ్ యూ ట్యూబ్ ఛానల్‌లో చేసిన వ్యాఖ్యలు దుమారం రేపడం తెలిసిందే. దీని తరువాత పాతబస్తీతో పాటు పశ్చిమ మండలంలోని కొన్నిచోట్ల ఒక వర్గం యువకులు ఆందోళనకు దిగడం, రాజాసింగ్ దిష్టిబొమ్మలను దహనం చేయడం విదితమే. దీని తరువాత మంగళవారం నాడు ఆయా పోలీసు స్టేషన్లలో నమోదైన కేసుల నేపథ్యంలో రాజాసింగ్‌ను పోలీసులు అరెస్టు చేసినా నాంపల్లికోర్టులో చోటుచేసుకున్న నాటకీయ పరిణామాల మధ్య ఆయనకు బెయిలు లభించింది. దీంతో మజ్లిస్ శ్రేణులతో పాటు ఒక వర్గం యువకులు ఆందోళనను మరింత తీవ్రతరం చేశారు. దీంతో బుధవారం నాడు పాతబస్తీలో వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. పరిస్థితులను చక్కదిద్దేందుకు కేంద్రబలగాలను రంగంలో దించారు. సాయంత్రం వేళలోనే దుకాణాలను మూయించారు. దీని తరువాత గురువారం రాజాసింగ్‌పై పోలీసులు పక్కాగా వ్యవహరించి పిడి చట్టాన్ని ప్రయో గించి చర్లపల్లి జైలుకు తరలించడం సంచలనం రేపింది. ఇక శుక్రవా రం ఉదయం నుంచి పాతబస్తీలో సాధారణ పరిస్థితులు కనిపించాయి. దుకాణాలు, వ్యా పార సంస్థలు యధావిధిగా పనిచేయగా ఆర్టీసీ బస్సులు, ప్రైవేటు రవాణా వ్యవస్థలు మామూలుగానే పనిచేశాయి. మధ్యాహ్నం ఒంటి గంటన్నర సమయంలో మక్కామసీదులో సామూహిక ప్రార్థనలు ప్రశాంతంగా ముగియ డంతో అక్కడ బందోబస్తులో వున్న పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు. ఇదే సమయంలో ఇతరచోట్ల జరిగిన ప్రార్థనలు సైతం ప్రశాంతంగా ముగిశాయి. దీని తరువాత సాయంత్రం వేళ పాతబస్తీ సహా పశ్చిమ మండల పరిధిలో ఉద్రిక్తతలు చెలరేగిన ప్రాంతాలలో సాధారణ పరిస్థితులు నెలకొన్నాయి. అయితే ముందుజాగ్రత్తచర్యగా పోలీసు బందోబస్తు మాత్రం కొనసాగిస్తున్నారు.



# వరల్డ్‌వైడ్ రిలీజ్‌కు అవతార్ సీక్వెల్ రెడీ

ప్రపంచ వ్యాప్తంగా పలు హాలీవుడ్ సినిమాలతో మంచి గుర్తింపు తెచ్చుకున్న దర్శకుడు జేమ్స్ క్యామెరాన్... ఆయన కెరీర్‌లో చేసినవి కొద్ది సినిమాలే అయినా వాటిలో అత్యధికంగా భారీ సక్సెస్‌లు అందుకున్న సినిమాలున్నాయి.. అప్పట్లో టెర్మినేటర్, పిరాన్హా2, ఇలా చాలా సినిమాలు ప్రపంచ వ్యాప్తంగా కోట్లాది రూపాయల కలెక్షన్లు రాబట్టుకున్నాయి. కాతా 2009లో ఆయన తీసిన గ్రాండియర్ విజువల్ అడ్వెంచరస్ చిత్రం అవతార్.. అప్పట్లో ప్రపంచ వ్యాప్తంగా అత్యధిక కలెక్షన్లు సొంతం చేసుకుందీ చిత్రం.. కాగా అవతార్ మూవీకి సీక్వెల్‌గా తీస్తున్నట్టు ప్రకటించిన జేమ్స్ దానికి సంబంధించిన అధికారిక ట్రైలర్‌ను కూడ విడుదల చేశారు. ఈచిత్రం ఈ ఏడాది డిసెంబర్ 16న భారీగా విడుదల కాబోతోంది.. కాగా అవతార్ రీ మాస్టర్ వెర్షన్‌ను రిలీజ్ చేయాలని ఫ్యాన్స్ కోరగా సెప్టెంబర్ 23న విడుదల చేస్తున్నట్టు సోషల్‌మీడియా ద్వారా ఆయన వెల్లడించారు. కాగా సీక్వెల్ మూవీలపై భారీగా అంచనాలు ఏర్పడ్డాయి.




# గ్రాండ్‌గా 'గీత' ఆవిష్కరణ



గ్రాండ్ మూవీస్ పతాకంపై ఆర్ రాచయ్య నిర్మించిన విభిన్నకథా చిత్రం గీత. దర్శక సంచలనం వివి వినాయక్ ప్రియ శిష్యుడు విశ్వ ఈచిత్రం ద్వారా దర్శకుడిగా పరిచయం అవుతున్నారు.. సెన్సార్ సహా అన్ని కార్యక్రమాలను పూర్తిచేసుకుని బిజినెస్ పరంగా మంచి క్రేజ్ సంపాదించుకున్న గీత చిత్రం సెప్టెంబర్ 9న విడుదల కానుంది.. ఈసందర్భంగా ఈచిత్రం ఆడియో విడుదల వేడుక హైదరాబాద్‌లో జరిగింది. క్రేజీ కథానాయిక హెబ్బాపటేల్ టైటిల్ రోల్‌లో నటిస్తున్నారు. ఈచిత్రంలో ప్రముఖ నటుడు సునీల్ ముఖ్యపాత్రలో పోషించగా, సాయికిరణ్ విలన్‌గా నటిస్తున్నారు.. సుభాష్ ఆనంద్ సంగీత సారథ్యం వహించిన గీత చిత్రంలోని గీతాలకు సాగర్ సాహిత్యం సమకూర్చారు. ప్రముఖ ఆడియో సంస్థ టిప్స్ ఈ చిత్రం ఆడియో హక్కులను దక్కించుకుంది.. గీత చిత్రం ఆడియో విడుదలలో మాజీ మంత్రి పొన్నపురెడ్డి రామసుబ్బారెడ్డి, మాజీ మంత్రి పి.శివారెడ్డి తనయుడు పి.గిరిధర్‌రెడ్డి ప్రముఖ నిర్మాతలు మల్లిడి సత్యనారాయణరెడ్డి, తుమ్మలపల్లి రామసత్యనారాయణ ,సెవెన్ హిల్స్ సతీష్‌కుమార్, యువ దర్శకుడు డైమండ్ రత్నబాబు, హీరో సునీల్, హీరోయిన్ హెబ్బాపటేల్ తదితరులు ప్రసంగించారు. దర్శకుడు విశ్వ మాట్లాడుతూ, ఈసినిమా అవకాశం నా గురువు దైవం అయిన వినాయక్‌గారే ఇప్పించారన్నారు. అనివార్య కారణాల వల్ల ఆయన ఈ కార్యక్రమానికి హాజరు కాలేకపోయారని అన్నారు.. నిర్మాత రాచయ్యగారికి నేను ఎప్పటికీ రుణపడి ఉంటానని అన్నారు. అలాగే గీత విడుదలకు సహాయ సహకారాలు అందిస్తున్న పోలిశెట్టి, డివిడి విజయ్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు అని అన్నారు.. నిర్మాత ఆర్ రాచయ్య మాట్లాడుతూ, సెప్టెంబర్ 9న ఈచిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకువస్తున్నామన్నారు. హీరో సునీల్, హీరోయిన్ హెబ్బాపటేల్, ఈచిత్రంలో నటించినందుకు సంతోషం వ్యక్తం చేశారు..



# 'ఫస్టడే ఫస్ట్ షో' ట్రైలర్

ప్రతిష్టాత్మక పూర్ణోదయ క్రియేషన్స్, శ్రీజ ఎంటర్‌టైన్‌మెంట్స్, మిత్ర వింద మూవీస్ ఫస్టడే ఫస్ట్ షో చిత్రం ట్రైలర్‌ను యూనిట్ విడుదల చేసింది.పూర్ణోదయ క్రియేషన్స్ అధినేత ఏడిద నాగేశ్వరరావు మనుమరాలు శ్రీజ నిర్మాతగా , శ్రీజ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌లో నిర్మిస్తున్న యూత్‌ఫుల్ రోమ్-కామ్ ఎంటర్‌టైనర్ ఫస్టడే ఫస్ట్ షో.. శ్రీకాంత్‌రెడ్డి , సంచిత భాషు ప్రధానపాత్రల్లో నటిస్తున్నారు.. మిత్ర వింద మూవీస్ సహనిర్మాతగా వ్యవహరిస్తోంది.. ఏడిద శ్రీరామ్ ఈచిత్రాన్ని సమర్పిస్తున్నారు.. అనుదీప్ కెవి ఈచిత్రానికి స్క్రీన్‌ప్లే అందిస్తున్నారు. వంశీధర్ గౌడ్, లక్ష్మీనారాయణ పుట్టంశెట్టి ద్వయం దర్శకత్వం వహిస్తున్నారు.. ఇప్పటికే విడుదలైన టీజర్ సినిమాపై భారీ క్యూరియాసిటీని క్రియేట్ చేసింది..తాజాగా ఈసినిమా థియేట్రికల్ ట్రైలుర్‌ను నాచురల్‌స్టార్ నాని విడుదల చేశారు.. ఈ ట్రైలర్‌లో మరిన్ని విజువల్స్, కంటెంట్‌ను ఆసక్తికరంగా ప్రెజెంట్ చేసింది.. హీరోకి తన గర్ల్‌ఫ్రెండ్ ను మెప్పించే అవకాశం వస్తుంది.. పవర్‌స్టార్ పవన్‌కల్యాణ్ ఖుషి సినిమా ఫస్టడే ఫస్ట్ షో చూడాలని కోరుతున్నారు. టీజర్‌తో ఇప్పటికే ఫ్లాట్‌ఫామ్‌ను రివీల్ చేయగా, ట్రైలర్ మరిన్ని విజువల్స్, కంటెంట్‌ను ఇంట్రెరెస్టింగ్‌గా టీజర్ సినిమాపై క్యూరియాసిటీ క్రియేట్ చేసింది.. తాజాగా ఈచిత్రం ట్రైలర్‌ను నాచురల్‌స్టార్ నాని విడుదల చేశారు.. టీజర్‌తో ఇప్పటికే ఫ్లో లైన్‌ను రివీల్ చేయగా, ట్రైలర్ మరిన్ని విజువల్స్, కంటెంట్‌ను ఇంట్రెస్టింగ్‌గా ప్రెజెంట్ చేసింది.. హీరోకి తన గర్ల్‌ఫ్రెండ్‌ను మెప్పించే అవకాశం వస్తుంది.పవర్‌స్టార్ పవన్‌కల్యాణ్ ఖుషీ సినిమా ఫస్ట్ డే ఫస్ట్‌షో చూడాలని కోరుకుంటుంది. టిక్కెట్ల కోసం అన్నివిధాలుగా ప్రయత్నించి విఫలమైన హీరో చివరి ప్రయత్నంగా థియేటర్లలో విడుదలకు కథ బాగా నచ్చిందన్నారు.

# 'కొత్తకొత్తగా' థియెట్రికల్ ట్రైలర్



ఫన్‌ఫుల్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై అజయ్, వీర్తి వఘాని, హీరోహీరోయిన్లుగా హనుమాన్ వాసంశెట్టి దర్శకత్వంలో మురళీధర్‌రెడ్డిముక్కర నిర్మిస్తున్న చిత్రం కొత్తకొత్తగా.. ఆనంద్, తులసి, కాశీవిశ్వనాద్, కల్యాణి నటరాజన్ ప్రధాన తారాగణంగా తెరకెక్కిన ఈ చిత్రాన్ని బిజి గోవిందరాజు సమర్పిస్తున్నారు. ఈచిత్రం సెప్టెంబర్ 9న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. న్యూ ఏజ్ లవ్‌స్టోరీగా రూపొందిన ఈచిత్రానికి సంబంధించిఆన ఫస్టలుక్, పాటలకు మంచి స్పందన వస్తోంది.. తాజాగా ఈచిత్రం ట్రైలర్‌ను విడుదల చేశారు. రెండు నిముషాల 30 సెకన్ల నిడివి గల ఈ ట్రైలర్ ఆద్యంతం ఆకట్టుకుంది.. యూత్‌ఫుల్ ఎలిమెంట్స్, డిఫరెంట్ లవ్‌స్టోరీ, ఫ్యామిలీ ఎమోషన్స్‌తో కూడిన ఈ ట్రైలర్ టైటిల్‌కి తగ్గట్టే కొత్తకొత్తగా ఉంది. సరదా ఫ్యామిలీ కాలేజ్ ఎంటర్‌టైన్‌మెంట్‌తో మొదలై చివరల్లో సీరియస్ డ్రామాగా మలుపు తీసుకోవటం కథపై మరింత ఆసక్తిని పెంచింది.. అజయ్ తన నటనతో ఆకట్టుకున్నారు. కాశీవిశ్వనాద్ తులసి, కల్యాణి నటరాజన్ పాత్రలుకీలకంగా ఉన్నాయి.. సాంకేతికంగా ట్రైలర్ ఉన్నతంగా ఉంది.. ట్రైలర్‌కు శేఖర్ చంద్ర అందించిన నేపథ్య సంగీతం ఆకట్టుకుంది. సిధ్ శ్రీరామ్ పాడిన ఆకాశం నా కోసం పాట నేపథ్యంలో అద్భుతంగా ఉంది.. వెంకట్ కెమెరా, పనితని డీసెంట్‌గా ఉంది. మొత్తానికి ఈ ట్రైలర్ సినిమాపై మరిన్ని అంచనాలను పెంచింది.. ఈచిత్రానికి ప్రవీణ్‌పూడి ఎడిటర్‌గా , సురేష్ భీమగాని ఆర్ట్ డైరెక్టర్‌గా పనిచేస్తున్నారు..



# ఊర మాస్ అవతార్‌లో..

నాచురల్‌స్టార్ నాని నటిస్తున్న తాజా చిత్రం దసరా.. ఇది నానికి తొలిపాన్‌ఇండియా మూవీ.. శ్రీలక్ష్మీ వెంకటేశ్వర సినిమాస్ బ్యానర్‌పై సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్నారు. ఈ రూరల్ మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌తో శ్రీకాంత్ ఓదెల దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. దసరా కోసం నాని తొలిసారిగా ఊర మాస్ అండ్ రగ్డ్ లుక్ లోకి మేకోవర్ అయ్యారు. ఇందులో అయన తెలంగాణ యాసలో డైలాగులుచెప్పబోతున్నారు. అనౌన్స్‌మెంట్ వీడియోలో ఆయన డైలాగులు ఆశ్చర్య పరిచాయి. ఈ సినిమా కథంతా పెద్దపల్లి జిల్లాలోనిగోదావరి ఖని లోని సింగరేణి బొగ్గ గనుల్లో ఉన్న ఒక గ్రామంలో సెట్ చేయబడింది.. ఇప్పటికే దసరా ఫస్టలుక్ గ్లింప్స్‌కు విశేష స్పందన లభించింది.. ఈచిత్రం రిలీజ్ డేట్‌ను ప్రకటించారు.. దసరా చిత్రాన్ని శ్రీరామ నవమి సందర్భంగా మార్చి 30న ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేయనున్నారు.



# న్యూలుక్‌లో కిరణ్ అబ్బవరం

యంగ్ హీరో కిరణ్ అబ్బవరం కెరీర్ జర్నీ గురించి చెప్పాల్సిన పనిలేదు.. ఎలాంటి బ్యాగ్రౌండ లేకుండా ఇండస్ట్రీకి వచ్చి సక్సెస్‌అయిన నటుడు కుర్ర హీరోల్లో తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపును దక్కించుకున్నారు.. యూత్‌ను అట్రాక్ట్ చేసే కథలతో మరింత దగ్గరవుతున్నారు.. తాజాగా ఈ యంగ్‌హీరోకొత్త ఫొటో షూట్‌లో స్టైలిష్‌గా ఎలివేట్ అవుతున్నారు.. యంగ్ హీరో కల అద్దాలు షూట్‌లో సరికొత్త స్టైలిష్ లుక్ ఆకట్టుకుంటున్నారు. పక్కనే పాత తరం కారు నుంచి వస్తున్న పొగలు కంప్లీట్ బ్లాక్‌ల షూట్ చేసిన వింటేజ్ లుక్ ఆద్యంతం అబ్బుర పరిచింది.. ప్రస్తుతం ఈ ఫొటో నెట్టింట వైరల్‌గా మారింది.. యంగ్ హరీఓ అభమానులను ఆకట్టుకుంటుంది.. ఈ లుక్ యంగ్ హీరోలో ఓ ఛేంజ్ అని చెప్పొచ్చు.. ప్రస్తుతం ఈ హీరో చేతిలో కొన్ని ప్రాజెక్టులు ఉన్నాయి. గీతాఆర్ట్స్, మైత్రీ మూవీమేకర్స్, వంటి అగ్ర నిర్మాణ సంస్థల్లో సినిమాలు చేస్తున్నారు.. మంచి కంటెంట్ ఉన్న కథలను ఎంపిక చేసుకుంటూ తనకంటూ ప్రత్యేకమైన ఇమేజ్‌ను క్రియేట్ చేసుకుంటునా్రను.

# జాన్ అబ్రహం ఫస్టలుక్




ఇండియాలో భారీ చిత్రాలను నిర్మించే ప్రముఖ నిర్మాణ సంస్థ యష్‌రాజ్ ఫిలింస్ బ్యానర్‌లో రూపొందుతున్న చిత్రం పఠాన్.. బాలీవుడ్ బాద్‌షా షారూక్ ఖాన్ హీరోగా రూపొందుతున్న ఈసినిమా విడుదలకు ఇంకా 5 నెలల సమయం మాత్రమే ఉంది.. సిద్ధార్ధ్ ఆనంద్ దర్శకత్వం వహిస్తున్నారు.. ఈ క్రమంలో సినిమాలో ప్రతినాయకుడిగా నటిస్తున్న జాన్ అబ్రహం పాత్రకు సంబంధించిన ఫస్టలుక్‌ను చిత్రయూనిట్ విడుదలచేసింది.. ఇప్పటి వరకు విడుదలైన షారూక్ ఖాన్ లుక్, దీపిక పడుకొనే గ్లింప్స్ ఇంటర్నెట్‌లో సెనే ్సషన్ క్రియేట్ చేశాయి.. కిపుడు జాన్ అబ్రహం పాత్రకు సంబంధించిన లుక్‌ను మేకర్స్ రిలీజ్ చేశారు.. ఈసినిమాకు సంబంధించి ప్రతి విషయాన్ని రివీల్ చేస్తున్నపుడు ట్రెమెండెస్ స్పందన వస్తోంది..

జాన్ అబ్రహం లుక్ రిలీజ్ సందర్భంగా దర్శకుడు సిద్ధార్ధ్ ఆనంద్ మాట్లాడారు. ఈచిత్రంనుంచి వచ్చిన అప్‌డేట్ ప్రేక్షకులకు మంచి అనుభూతిని మిగిల్చిందన్నారు. పఠాన్ సినిమాలో బజ్ క్రియేట్ చేసేంత గొప్ప కంటెంట్ ఉండటం మా అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు.,. దీనికి కారణం ఈసినిమా గురించి అందరూ గొప్పగా మాట్లాడుకోవటమో కాదు.. ఆసక్తిగానూ ఎదురుచూస్తున్నారని అన్నారు..

ఈ చిత్రంలో జాన్ అబ్రహం ప్రతి నాయకుడిగా నటిస్తున్నారని అన్నారు.. పఠాన్‌సినిమాలో షారూక్ ఖాన్, జాన్ అబ్రహం మధ్య రసవత్తరమైన పోరు ఉంటుందన్నారు.. అందుకనే జాన్ అబ్రహంకు సూపర్ స్లిక్ లుక్‌లో మీ ముందుకు తీసుకొస్తున్నామని అన్నారు.

## పూజా కార్యక్రమాలతో ప్రారంభమైన

# 'అలా నిన్నుచేరి'



విజన్ మూవీ మేకర్స్ బ్యానర్‌పై కొమ్మాలపాటి శ్రీధర్ సమర్పణలో మారేష్ శివన్ దర్శకుడిగా పరిచయం చేస్తూ కొమ్మాలపాటి సాయిసాయిసుధాకర్ నిర్మిస్తున్న చిత్రం అలా నిన్నుచేరి..హుషారు సినిమాతో సక్సెస్ కొట్టి నటుడిగా పేరు తెచ్చుకున్న దినేష్ తేజ్ హీరోగా, హెబ్బాపటేల్ పాయల్ రాధాకృష్ణ హీరోయిన్లుగా నటిస్తున్న ఈచిత్రం ప్రారంభోత్సవ కార్యక్రమం వెంకటేశ్వరస్వామి ఆలయంలోజరిగింది. హీరో హీరోయిన్లు పైచిత్రీకరించిన తొలి సన్నివేశానికి మందడి కిశోర్‌రెడ్డి కెమెరా స్విచ్చాన్ చేశారు.. మాజీ ఎమ్మెల్యే జివి ఆంజనేయులు9 క్లాప్ ఇచ్చారు.. ఈ కార్యక్రమానికి ప్రముఖ జర్నలిస్టు మూర్తి , హనుమంతరావు, కృష్ణారావు, గరుడవేగ అంజి, హుషారు ఫేం తేజస్‌లు ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు.దర్శకత్వ బాధ్యతను మాత్రమే కాకుండా కథ, కథనం, మాటలు కూడ మారేష్ శివన్ అందించారు.. రొమాంటిక్ లవ్‌స్టోరీగా తెరకెక్కుతున్న ఈచిత్రం రెగ్యులర్ చిత్రీకరణ సెపెటంబర్ 5 నుంచి ప్రారంభం కానుంది..